

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

చిత్తూరు తిరుపతి

గురువారం 23 అక్టోబర్ 2025

పేజీలు 13


## తిరుమలలో కుండపోత వర్షం..
# భక్తులకు తప్పని తిప్పలు



4 లో



## ప్రపంచ స్థాయిలో ఎస్వీయూ
# ఇంజనీరింగ్ సిలబస్

**ఇంజనీరింగ్ విభాగదుపతుల సమావేశంలో విసి తాత నర్సింగరావు**

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** సుదీర్ఘ చరిత్ర కలిగిన ఎస్వీయూ ప్రపంచ స్థాయికి అనుగుణంగా ఇంజనీరింగ్ సిలబస్ ను అందుపుచ్చుకోవాలని విసి తాత నర్సింగరావు తెలిపారు. ఎస్వియూ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ విభాగ ఆధిపతులతో బుధవారం మిగతా 2లో..



## ఆగని అక్రమ
# గ్రానైట్ రవాణా

**నెంబర్ ప్లేట్లు లేని వాహనాలతో రవాణా..**

- యథేచ్ఛగా తరలిపోతున్న గ్రానైట్ నిక్షేపాలు
- దొడ్డిదారులను ఎంచుకుంటున్న అక్రమార్కులు
- చోద్యం చూస్తున్న అధికారులు

**// కుప్పం,మేజర్ న్యూస్ //**

కుప్పంలో కొండలు, గుట్టలు కరుగుతున్నాయి. ప్రస్తుతం కొన్ని క్వారీలకీ అనుమతులు లేకపోయినా గ్రానైట్ అక్రమ రవాణా యథేచ్ఛగా సాగుతోంది. ఈ అక్రమ రవాణాను అడ్డుకునేవారే లేకుండా పోతున్నారు. ఎక్కడ ఏమి జరుగుతున్నదో కానీ కుప్పం నియోజకవర్గంలో గత వైసీపీ ప్రభుత్వ హయాంలో అక్రమంగా నడిచిన కొన్ని క్వారీల్లోని పనులును కొనసాగిస్తూ గ్రానైట్ బండలను రాత్రికి రాత్రే దొడ్డిదారులలో తరలిస్తున్నారు. ముఖ్యంగా కుప్పం మండల పరిధిలోని విజలాపురం రోడ్డు,నూలుకుంట రోడ్డులో అయితే ప్రతి రోజు యదేచ్ఛగా ట్రాక్టర్లలో.. లారీలలో గ్రానైట్ నిక్షేపాలు రాత్రికి రాత్రే తరలిపోతున్న సంఘటనలే దీనికి తాజా ఉదాహరణ.కనీస భద్రత లేకుండా ఒక్కొక్క లారీలో ఆరు బ్లాక్ లను తరలిస్తున్నారు..చుట్టు ఎటువంటి రక్షణ లేకుండా.. గ్రానైట్ తరలిస్తున్న లారీలతో ఏదైనా ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని జనం ప్రశ్నిస్తున్నారు.

మిగతా 2 లో



## ఉమ్మడి చిత్తూరు జిల్లాలో
# వాన.. వాన..

**ఎడతెరిపిలేని వర్షాలతో సతమతం**
**తిరుపతి చిత్తూరు జిల్లాలకు రెడ్ అలర్ట్**

- జిల్లా కేంద్రాలలో కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు..
- చిత్తూరు, తిరుపతి నగరాలలో లోతట్టు ప్రాంతాలన్నీ జలమయం..
- పొంగిపొర్లుతున్న వాగులు, వంకలు..
- వర్షంతో నిండిన చెరువులు, ప్రాజెక్టులు..
- ఉమ్మడి జిల్లాలో విద్యాసంస్థలకు సెలవు..

మిగతా 5 లో

**తిరుపతి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర అల్పపీడనం కారణంగా చిత్తూరు తిరుపతి జిల్లాలలో బుధవారం తెల్లవారుజామున నుండే ఎడతెరిపిలేని వర్షాలు కురుస్తున్నాయి. ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తుండడంతో ఉమ్మడి జిల్లాలోని వాగులు, వంకలు అన్ని పొంగిపొర్లుతున్నాయి. చెరువులన్నీ నీటి కుండల్లాగా దర్శనమిస్తున్నాయి. ఉమ్మడి జిల్లాలోని ప్రాజెక్టులన్ని నిండిపోయాయి. నైరుతి పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో వాయుగుండంగా బలపడే అవకాశం ఉన్నందున రానున్న 24 గంటల్లో తిరుపతి జిల్లాలో కొన్నిచోట్ల భారీ నుంచి అతి భారీ వర్షాలు పడే అవకాశం ఉంది.

## తప్పుడు ఆరోపణలు చేస్తే
# సహించేది లేదు..

**నకిలీ రసీదులను సృష్టించి ఆరోపిస్తున్న వ్యక్తిపై పోలీసులకు ఫిర్యాదు..**
**బోయకొండ ఈవో ఏకాంబరం..**



పాత్రికేయులతో మాట్లాడుతున్న ఈవో ఏకాంబరం

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పుంగనూరు పట్టణంలో వెలసిన కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయానికి ఆదినారాయణ అనే వ్యక్తి 350 గ్రాముల బంగారు నగలు ఇచ్చినట్లు ఆ సమయంలో తాను ఆలయానికి ఈవోగా ఉన్నప్పుడు దానిని మాయం చేశానని ఆదినారాయణ అనే వ్యక్తి ఆరోపించడం వెనక కుట్రపూరిత ఉద్దేశం ఉందని ఆ నగలకు తనకు ఎలాంటి సంబంధం లేదని బోయకొండ ఆలయ ఈవో ఏకాంబరం పేర్కొన్నారు. పుంగనూరు నందు నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఈవో ఏకాంబరం మాట్లాడుతూ ఆదినారాయణ అనే వ్యక్తి 2008లో శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయానికి 350 గ్రాముల బంగారు నగలు విరాళాల అందించాలని ఆ నగలను అప్పట్లో తాను ఈవోగా మాయం చేశాను ఆరోపించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. అసలు అతను ఆలయానికి నగలు విరాళంగా ఇవ్వలేదని అతను దొంగ రసీదులను సృష్టించి ఆ రసీదులో తన సంతకం ఉందని ఆ నగలను కాజేశానని కొన్ని పత్రికల్లో ఆరోపించడం తనపై కుట్రపూరితంగా ఉందన్నారు. అసలు నగలు ఇవ్వకుండా తనపై ఆరోపణలు మిగతా 2లో..

# ఆగని అక్రమ గ్రానైట్ రవాణా..

మొదటిపేజీ తరువాయి




ఈ వాహనాలను పరిశీలించి పర్మిట్లు ఉందా లేదా, అక్రమమా.. సక్రమమా అని తేల్చాల్సిన బాధ్యత మైనింగ్ అధికారులది..? వాస్తవానికి క్వారీలనుంచి వెలికి తీసి రవాణాకు సిద్ధం చేసిన గ్రానైట్ దిమ్మెల కొలతలు తీసి, రాయల్టీ కట్టిన తరువాత మాత్రమే రవాణా చేయాలి. దీంతో ఒకట్రెండు గ్రానైట్ దిమ్మెలను తరలిస్తున్నట్లు రాయల్టీ చెల్లించి మిగిలిన గ్రానైట్ దిమ్మెలను అక్రమంగా తరలిస్తున్నారు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.



## పరిమితికి మించి రవాణా

సాధారణంగా ఏ వాహనానికైనా సరుకు రవాణా చేసేందుకు పరిమితి ఉంటుంది. లారీల సామర్థ్యాన్ని బట్టి ఇది నిర్ణయిస్తారు. లారీల్లో తరలించే సరుకు పరిమితికి మించి వుంటే రవాణాశాఖ అధికారులు తనిఖీ చేసి భారీగా జరిమానాలు విధిస్తుంటారు. 40 టన్నుల వరకూ పరిమితి వుండే కంటైనరు లారీల్లో దాదాపు 60 టన్నుల దాకా గ్రానైట్ దిమ్మెలు తరలిస్తున్నారు. దీని వల్ల రోడ్లు ఛిద్రమైపోతున్నాయి. వేసిన కొద్దిరోజులకే దెబ్బతిని గుంతలు పడుతున్నాయి.

## గ్రానైట్ రవాణా వెనుక ఏం జరుగుతోంది?

కుప్పం పట్టణంలో అధికారంలో ఎవరు ఉన్నారన్నదానికి అతీతంగా ఎప్పటినుంచో గ్రానైట్ క్వారీ నడుస్తోంది. టీడీపీ ప్రభుత్వం వచ్చాక కొన్నిటికి అనుమతులు రద్దయ్యాయి. అయినా సరే, ఇక్కడినుంచి యథేచ్ఛగా గ్రానైట్ అక్రమంగా రవాణా అవుతున్నదన్న ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో అధికార, ప్రతిపక్ష రాజకీయాలు కలగలసిపోయిన ఒక వ్యవస్థ గ్రానైట్ అక్రమ రవాణాను శాసిస్తున్నదన్న అభిప్రాయం సర్వత్రా వ్యక్తమవుతోంది. వెంటనే జిల్లా అధికార యంత్రాంగం కదిలి, గ్రానైట్ అక్రమ కార్యకలాపాలను అడ్డుకోకపోతే ప్రభుత్వంతోపాటు, అధికార పార్టీకి కూడా ప్రజల్లో చెడ్డపేరు వచ్చే ప్రమాదం ఉందని ప్రముఖులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# ప్రపంచ స్థాయిలో ఎస్వీయూ ఇంజనీరింగ్ సిలబస్

మొదటిపేజీ తరువాయి

విసి తన చాంబర్లో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. సందర్భంగా ఉపకులపతి కళాశాలలో విద్యా పురోగతిపై సమీక్షిం చారు. పాఠ్యాంశాల రూప కల్పన, తరగతుల నిర్వహణ, టైమ్‌టేబుల్, ప్లేస్‌మెంట్ వంటి కార్యకలాపాలపై దృష్టి సారించాలని సూచించారు. అత్యాధునిక సాంకేతిక పరివర్తన జరుగుతున్న ప్రస్తుత తరుణంలో ఇంజనీరింగ్ విద్య ప్రపంచ వ్యాప్తంగా డైనమిక్ గా మారిందని, దాన్ని మనం అందుకోవా లన్నారు. నూతన యుగంలో అధిక డిమాండ్ ఉన్న సాంకేతికతలను చేర్చడానికి ప్రస్తుత సిలబస్‌ను పూర్తిగా సవరించాలని పేర్కొన్నారు. ఆర్టిఫిషి యల్ ఇంటెలిజెన్స్, క్వాంటం కంప్యూటింగ్, క్లౌడ్ టెక్నా లజీ, హైడ్రోజన్ మొబిలిటీ, సెమీకండక్టర్ డిజైన్, పున రుత్పాదక ఇంధన వ్యవస్థలు వంటి వాటిపై కోర్సులను ప్రవేశపెట్టాలన్నారు. విద్యార్థులు తమ తరగతి గది జ్ఞానాన్ని వాస్తవ ప్రపంచ సమస్యలకు అన్వయించుకునేలా ప్రోత్సహించాలని, ఇలాంటి అభ్యాసంపై దృష్టి పెట్టాలని అధ్యాపకులకు సూచించారు. అధ్యాపకులను సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగం సైన్స్ అండ్ ఇంజనీరింగ్ పరిశోధన బోర్డు అనుసంధాన్ నేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్ వంటి వివిధ జాతీయ నిధుల సంస్థలకు ప్రాజెక్ట్ ప్రతిపాదనలను సమర్పించాలని కోరారు. ప్రతి అధ్యాపకుడు కనీసం ఒక ప్రాజెక్ట్ ప్రతిపాదనను సమర్పించడానికి చొరవ తీసుకోవాలన్నారు. జాతీయ విద్యా విధానంకు అనుగుణంగా ఉండేలా చూసుకోవడం ద్వారా విభాగాలు తమ సిలబస్, ల్యాబ్, మౌలిక సదుపాయాలు, బోధనా పద్ధతులను కాలానుగుణంగా సమీక్షించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ప్రిన్సిపాల్, వైస్-ప్రిన్సిపాల్, డీన్, ఇంజనీరింగ్ ఫ్యాకల్టీ అన్ని విభాగాధిపతులు పాల్గొన్నారు.

## తప్పుడు ఆరోపణలు చేస్తే సహించేది లేదు..

చేస్తున్న వ్యక్తిపై తాను పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. ఆదినారాయణ బంధువు చెంగప్ప అనే అతను దేవాదాయ శాఖలో పనిచేస్తున్న సమయంలో అనేక అవకతకులకు అక్రమాలకు పాల్పడడంతో చర్యలకు సిఫార్సు చేశానని దాంతో అతని విధుల నుంచి తొలగించారు అని దానిని దృష్టిలో పెట్టుకొని చంగప్ప అతని బంధువు ఆదినారాయణ నకిలీ రసీదులో సృష్టించి నగలు ఇచ్చినట్లు చెబుతుండడం జరుగుతోందని అన్నారు. నగలకు తనకు ఎలాంటి సంబంధం లేకపోయినా కక్ష తీర్చుకోవడం కోసమే చంద్రప్ప తో కలిసి ఆదినారాయణ ఇలాంటి ఆరోపణలు చేస్తున్నాడని అతని ఆరోపణలలో ఎలాంటి నిజం లేదని తన పై తప్పుడు ప్రచారం చేస్తున్నందుకు తాను అతనిపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. ఎలాంటి ఆరోపణలకు తావు లేకుండా తాను విధులు నిర్వహిస్తుంటే వీరు ఇలాంటి అసత్యపు ప్రచారాలు చేయడం తాను సహించేది లేదని చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు తాను సిద్ధమయ్యానని అన్నారు. అతని ఆరోపణలలో నిజం ఉంటే నిజమైన ఆధారాలను చూపించాలని కోరారు. కేవలం ఆదినారాయణ బంధువు చెంగప్పను విధుల నుండి తొలగించడానికి తాను కారణమని భావించి ఇలాంటి కార్యక్రమాలకు వారు పాల్పడుతున్నారని ఈ సందర్భంగా ఈవో ఏకాంబరం పాత్రికేయులకు తెలియజేశారు.

# జోరందుకున్న తలకోన ఏరు వరద ప్రవాహం

### - వరద ప్రవాహాన్ని పరిశీలించిన ఎంపీడీఓ, ఎస్ఐ





**ఎర్రావారిపాలెం, మేజర్‌న్యూస్:** బంగాళా ఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా కురుస్తున్న భారీ వర్షాలకు తలకోన ఏరు వరద ప్రవాహం జోరందుకుంది. తలకోన ఏరు వరద ప్రవాహాన్ని, వాగును ఎంపీడీఓ మదన్ మెహన్ రాజు, ఎస్ఐ బాలకృష్ణ లు సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చుట్టుపక్కల గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బోడేవాండ్ల పల్లి గ్రామపంచాయతీ వలసపల్లి, కోటకాడ పల్లి మధ్య దారిలో వున్న తలకోన ఏరు ఉధృతంగా ప్రవహిస్తున్నది అన్నారు. ఈ దారిలో ఏరు ఉధృతి కారణంగా రాకపోకలను కూడా నిలిపివేశారు. ప్రవహిస్తున్న నీటి ప్రవాహాన్ని చూసి ప్రవాహం వద్దకు ఎవరు వెళ్లరాదని తెలిపారు. ఉధృతి తగ్గే వరకు వాహనాలు, ప్రజలు వెళ్ళకూడదని జాగ్రత్త గా ఉండాలని సూచించారు. ఏవైనా అత్యవసర పరిస్థితులు ఎదురైనా వెంటనే అధికారులకు సంప్రదించాలని కోరారు. ఏరు ఉధృతి తగ్గాక వాహనాలను పంపారు. వర్షం కారణంగా ప్రజలు చెరువులు, మొరవ, వాగుల వద్దకు వెళ్లరాదని సూచించారు. పాడి రైతులు ఆవులను సురక్షిత ప్రదేశాల్లో కట్టేసుకోవాలని తెలిపారు. తలకోన ఏరు ఉధృతిని అధికారులతో పాటు కోటకాడదపల్లి పంచాయతీ సెక్రటరీ కృష్ణ కాంత్, టీడీపీ మండల అధ్యక్షులు దేశిరెడ్డి రఘునాథ, కో క్లస్టర్ ఇంచార్జ్ బాలకృష్ణమనాయుడు, యూనిట్ ఇంచార్జ్ లు నిరంజన్, చిన్నపరెడ్డి, ఉదయ్‌లు ఉన్నారు.

## గుంతల పడ్డరోడ్డులో వరి నాట్లు నాటిన బీసీవై కార్యకర్తలు



**పుంగనూరు, మేజర్ న్యూస్:** పట్టణం నుండి ముల్బాగల్ బెంగళూరు మీదగా వెళ్లే రోడ్డు గుంతల పడి వాహన చోదకులు ఆ రోడ్డుపై తిరగాలంటే చాలా ఇబ్బంది పడుతున్నారు. బుధవారం బీసీవై కార్యకర్తలు ఆ గుంతల మయమైన రోడ్లలో వరి నాట్లు నాటి నిరసనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ రోడ్డులో మోకాళ్ళలోతూ గుంతలు పడ్డాయని ఇప్పుడు కురుస్తున్న వర్షాలకు గుంతలు జలమయమయ్యాయని, వాహనాలు ఆ గుంతలో బోల్తా పడుతున్నాయని, వాహనాలు నడిపేవారు గాయాల పాలవుతున్నారని అన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఈ రోడ్డుకు మరమ్మతులు చేయాలని కోరుతున్నామన్నారు.

## వర్షాలు కురుస్తున్నాయి విద్యుత్తుతో జాగ్రత్తగా ఉండండి



**పుంగనూరు, మేజర్ న్యూస్:** భారీ వర్షాలు కురుస్తున్న కారణంగా ప్రజలందరు విద్యుత్ తో జాగ్రత్తగా ఉండాలనిఈఈ శ్రీనివాసమూర్తి బుధవారం విలేకరుల సమావేశంలో అన్నారు. ఆయన మాట్లాడుతూ విద్యుత్ స్తంభాలు, ఇండ్ల సమీపంలోని విద్యుత్ వైర్లను ఎవరు తాకరాదన్నారు. ముఖ్యంగా చిన్నపిల్లలు తడికట్టెలతో విద్యుత్ పోళ్లను తాకరాదని తెలిపారు. విద్యుత్ తో ఎలాంటి సమస్యలు ఎదురైన తక్షణమే సెల్‌నెంబరు: 9440811879 కు సమాచారం అందించాలని కోరారు.

## కుప్పంలో మోడల్ గ్రంథాలయ ఏర్పాటుకు చర్యలు



**కుప్పం, మేజర్ న్యూస్:** కుప్పం పట్టణంలో మోడల్ గ్రంథాలయ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. కుప్పం మునిసిపాలిటీ పరిధిలోని గ్రంథాలయాన్ని బుధవారం ఆయన పరిశీలించడం జరిగింది. శిథిలావస్థకు చేరుకున్న గ్రంథాలయ భవనాన్ని మోడల్ గ్రంథాలయంగా నిర్మించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో నిర్మించడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా బుధవారం గ్రంథాలయాన్ని పరిశీలించి అనువైన స్థల పరిశీలనకు అధికారులను ఆదేశించడం జరిగింది.

## అంతర్జాతీయ సదస్సులో డా.కుమార్

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** ఇండోనేషియా బాలిలో జరిగిన అంతర్జాతీయ సదస్సుకు జాతీయ సాంస్కృత విశ్వవిద్యాలయం ఎడ్యుకేషన్ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కుమార్ బాగేవాడిమత్ పాల్గొన్నారు. గ్లోబల్ సంస్కృత ఫోరం, భారత్, ఐజిబి సుగ్రీవా స్టేట్ హిందూ యూనివర్సిటీ, డెన్‌పసర్, యాయాసన్ ధర్మ స్థాపనం, ఇండోనేషియా సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో పాల్గొన్న డా.కుమార్ సమకాలీన విద్య వర్సెస్ ప్రాచీన భారతీయ విద్యా వ్యవస్థపై తులనాత్మక విశ్లేషణ అనే అంశంపై ప్రెజెంటేషన్ ఇచ్చారు. భారతీయ జ్ఞాన వ్యవస్థను సంస్కృతం జ్ఞానానికి ఎలా గమ్యస్థానంగా ఉందో ఆయన వివరించారు. ఆధునిక విద్యా వ్యవస్థకు పురాతన అభ్యాస పద్ధతులను ఎలా స్వీకరించాలి తదితర అంశాలపై ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా వీసీ ప్రొ. జి.ఎస్.ఆర్ కృష్ణమూర్తి ఆయన కృషిని అభినందించారు. ఎన్.ఎస్.యు అధికారులు అధ్యాపకులు డా.కుమార్‌ను అభినందనలు తెలియజేశారు.




## భారీవర్షాలకు పొర్లుతున్న వాగులు, వంకలు

### - ఏటి చెరువులో నీరు నిలిచేలా చర్యలు తీసుకోవాలి





**ఎర్రావారిపాలెం, మేజర్ న్యూస్:** ఎర్రావారిపాలెం మండలంలో గత 2 రోజులుగా కురుస్తున్న వర్షానికి వాగులు, వంగులు, ఏరులు పొంగి పొర్లు తున్నాయి. వర్షాల కారణంగా ఎప్పటికప్పుడు ప్రజా ప్రతినిధులు, అధికారులు అప్రమత్తమై వాగులను పరిశీలించారు. మండలంలోని తలకోన నుండి వచ్చే నీటితో గాజులేరు, కప్పలేరు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. పుట్టావాండ్ల పల్లె వద్ద రోడ్డు కొట్టుకొని పోవడంతో ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. గత 5 సంవత్సరాల క్రితం తొప్పిరెడ్డి గారి పల్లి వద్ద ఏటి చెరువు కట్ట తెగిపోయిందని అప్పటి నుండి ఎంత భారీ వర్షం కురిసిన నీరు నిలవడం లేదని రైతుల ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు తగు చర్యలు తీసుకొని ఏటి చెరువులో నీరు నిలువ ఉంచేలా చర్యలు చేపట్టాలని రైతులు కోరుతున్నారు.

## ఉప్పుటేరు వరదను పరిశీలించిన గూడూరు డిఎస్‌పి



**చిల్లకూరు మేజర్‌న్యూస్:** మండలంలోని తిప్పకుంటపాలెం గ్రామం వద్ద ఉప్పుటేరు వాగు వరద ప్రవాహమును బుధవారం గూడూరు డిఎస్పీ గీత కుమారి మరియు చిల్లకూరు ఎమ్మార్వో కె.శ్రీనివాసులు పరిశీలించారు.వరద పొంగు ఎక్కువై రాకపోకలకు ఇబ్బందులు ఎదురైతే ప్రత్యామ్నాయ ఏర్పాట్లును గురించి సమీక్షించారు.వీరి వెంట రెవెన్యూ ఇన్స్పెక్టర్ పూర్ణచంద్ర, విఆర్వో రమణయ్య, పోలీసు సిబ్బంది తదితరులు ఉన్నారు.

## పోలీసు అమర వీరులకు ఘన నివాళి



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** పోలీసు అమరవీరులకు స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద ఘన నివాళి లభించింది మంగళవారం పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని కార్వేటినగరం పోలీసు సర్కిల్ కార్యాలయంనుండి స్థానిక గాంధ్ల మిట్ట కూడలి వరకు ఆధ్వర్యంలో పోలీసు అమరవీరుల చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా సీఐ హనుమంతప్ప ప్రసంగిస్తూ నిత్యం ప్రజల కోసం ఆరాటపడే పోలీసులు సమాజంలో అందరికీ ఆదర్శప్రాయులన్నారు కుటుంబాన్ని సైతం లెక్కచేయకుండా సమాజంలో ప్రాణ మాన ధనానికి రక్షణ కల్పించడమే పరమావధిగా పనిచేస్తున్నామని ఆయన అన్నారు అనంతరం అసువులు బాసిన పోలీసు వీరుల గురించి వివరించారు ఈ కార్యక్రమంలో సర్కిల్ పరిధిలోని ఎస్ఆర్ పురం ఎస్సై సుమన్, కార్వేటినగరం ట్రైని ఎస్సై రమేష్ నాయక్, పాలసముద్రం మండల ఎస్సై చిన్న రెడ్డప్ప, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## భారీ వర్షాల దృష్ట్యా సిబ్బందిని అప్రమత్తం చేసిన అధికారులు

**వాకాడు, మేజర్‌న్యూస్:** మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి ఎం సాయి ప్రసాద్ జమీన్ కొత్త పాళెం సచివాలయాన్ని బుధవారం సందర్శించారు. జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ అధిక వర్షాలు, తుఫాను దృష్ట్యా ఎంపీడీవో సచివాలయ సిబ్బందిని అప్రమత్తం చేశారు. అందుబాటులో ఉండాలని ప్రజలకి ఏమైనా ఇబ్బందులు తలెత్తినప్పుడు వెంటనే సహాయ సహకారాలు అందించవలసిందిగా అతి భారీ వర్షాల దృష్ట్యా వరదలు కారణంగా ఇల్లు లేని వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఎటువంటి పరిస్థితుల్లో కూడా ప్రాణనష్టం, ఆస్తి నష్టం జరగకుండా చూడాలన్నారు, నీరు నిలవకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, వర్షం అనంతరం ఎదురయ్యే సమస్యలపై సచివాలయ సిబ్బందిని అప్రమత్తం చేశారు. అధిక వర్షం తగ్గేవరకు సచివాలయ సిబ్బంది అందుబాటులో ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో తో పాటు మండల తహసిల్దార్ మహమ్మద్ ఇక్బాల్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ అఖిల్ యాదవ్, పంచాయతీ కార్యదర్శి చిన్నయ్య, వీఆర్వో శ్రీనివాసులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## భారీ వర్షాలతో వాకాడులో అప్రమత్తమైన అధికారులు



**వాకాడు,మేజర్ న్యూస్:** మండలంలో అల్పపీడన ప్రభావంతో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తాసిల్దార్ సయ్యద్ ఇక్బాల్ తెలిపారు. మండలంలోని బుధవారం తూపిలి పాలెం బంగాళాఖాతం సముద్ర తీరములోని ఎగసిపడుతున్న అలలను పరిశీలించారు, తీర ప్రాంతాలలో నివసిస్తున్న ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకునే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తాసిల్దార్ తెలిపారు, అవసరమైతే మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు ఆయా పంచాయతీలలో అప్రమత్తంగా ఉండి ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. ముందస్తుగా లోతట్టు ప్రాంతాలలో నివసిస్తున్న ప్రజలను అప్రమత్తం చేయాలని సంబంధించిన అధికారులను తాసిల్దార్ కోరారు, మండలంలోని అన్ని పంచాయతీలలో రోడ్లు, విద్యుత్తు, ఉండాలని ఆయా సంబందించిన అధికారులను కోరారు, సముద్రం ముందుకు వచ్చిన వెంటనే సంబంధించిన అధికారులకు తెలియజేయాలని కోరారు. మండలంలోని ఎడతెరిపి లేకుండా పలుచోట్ల జడివాన కురిసింది.

## విశ్రాంతి ఆచార్యునికి పలువురు నివాళి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** ఎస్వీయూ ఆర్థిక శాస్త్ర విభాగ విశ్రాంతచార్యులు బొల్లినేని రాఘవులు నాయుడుకు పలువురు నివాళులర్పించారు. గత కొంతకాలంగా ఆయన అనారోగ్యంతో బాధపడుతూ తుది శ్వాసను విడిచారు. ఆయన వర్సిటీ ఆర్థిక శాఖ విభాగంలో దాదాపు 40 సంవత్సరాలు విద్యా, పరిశోధనలకు కృషిచేశారు. విద్యానగర్ లోని శ్రీసత్యసాయి నగర్ కాలనీలోని ఆయన స్వగృహంలో భౌతికకాయాన్ని సందర్శనార్థం ఉంచారు. ఈ మేరకు ఆయన భౌతిక దేహాన్ని శాప్ చైర్మన్ రవి నాయుడు, ఎస్వీయూ రిజిస్ట్రార్ ఆచార్య మాదాల భూపతి నాయుడు, ఎన్ఎస్-ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ పాకనాటి హరికృష్ణ, రంజిత్ కుమార్ నాయుడు బుధవారం సందర్శించి నివాళులర్పించారు.



# అప్రమత్తంగా ఉండి నగర ప్రజలకు అందుబాటులో ఉండాలి

**- వర్షాల నేపథ్యంలో అధికారులతో సమీక్ష సమావేశంలో మేయర్ డాక్టర్ శిరీష**



**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** రెండు రోజుల నుంచి కురుస్తున్న వర్షాల కారణంగా ఏర్పడే ఎలాంటి విపత్కర పరిస్థితులలో అయినా నగర ప్రజలకు ఎలాంటి అసౌకర్యం లేకుండా చూడాలని అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు ఏ సమయంలో అయినా అందుబాటులో ఉండాలని నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష అధికారులను ఆదేశించారు.తిరుపతి నగరపాలక సంస్థ మేయర్ ఛాంబర్ నందు సంబంధిత అధికారులలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ గత అనుభవాల్ని పరిగణలోకి తీసుకోవాలి. తిరుపతి నగర పరిధిలో గతంలో కురిసిన వర్షాల కారణంగా దెబ్బతిన్న ప్రాంతాల్లో మళ్ళీ అలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా చూసుకోవాలని, సంబంధిత ప్రాంతాల్లో ఎలాంటి ముందస్తు చర్యలు తీసుకున్నారో అధికారాలను వివరాలు అడిగి తెలుసుకున్నారు.

**అన్ని శాఖలు సమన్వయం చేసుకుని పనిచేయాలి**

వర్షాలు వచ్చినప్పుడు రోడ్లు పై గుంతలు ఏర్పడటం, నీటి ప్రవాహం పెరుగుతున్న సమయంలో నీరు నిల్వ ఉండకుండా చూడాలి. ముఖ్యంగా డ్రైనేజీ విభాగం ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి. వర్షాల వల్ల మొదట అంటురోగాలు ప్రబలే అవకాశం ఉంటుంది పారిశుధ్య విభాగం అప్రమత్తంగా ఉండాలన్నారు. వైద్య విభాగం అంటూ రోగాలు ప్రబలకుండా పారిశుధ్య విభాగంతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. అన్ని ప్రాంతాల్లో ముఖ్యంగా ప్రజలు గుమికూడే ప్రాంతాల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లడం సాయంత్రం సమయంలో దోమల మందును విస్తృతంగా పిచికారి చేయాలని సూచించారు. వర్షాలు నిలిచిన తర్వాత పారిశుధ్య, వైద్య విభాగం మరింత క్రియాశీలకంగా వ్యవహరించాలన్నారు. ఎందుకంటే వర్షాలు నిలిచిన తర్వాత వ్యర్థాలు బహిరంగం కావడం, డ్రైనేజీ సమస్యలు ఉత్పన్నం అయ్యే అవకాశాలు ఉంటాయి. అలాంటి చోట్ల అప్రమత్తంగా ఉండి ప్రత్యేక చర్యలు యుద్ధప్రాతిపదికన తీసుకోవాలని చెప్పారు. నగర పాలక సంస్థ పరిధిలో ఉన్న అన్ని విభాగాలు పరస్పర సమన్వయంతో కమిషనర్ ఆదేశాలను దృష్టిలో ఉంచుకుని పని చేయాలని తెలిపారు. అవసరం అయినప్పుడు ప్రభుత్వ విభాగాలతో కూడా సమన్వయం చేసుకోవాలని, ప్రభుత్వం ఉద్యోగులకు అన్ని రకాల సెలవులు రద్దు చేసింది కనుక నగరపాలక సంస్థకు చెందిన అధికారులు సిబ్బంది కార్యాలయానికి నిత్యం అందుబాటులో ఉండాలని నగర ప్రజలు ఎప్పుడు ఏ సాయం అడిగినా, మన దృష్టికి వచ్చినా సిబ్బంది అందుబాటులో ఉండాలని స్పష్టం చేశారు. ఈ సమీక్షలో యస్.ఈ.శ్యామ్ సుందర్, ఆరోగ్య అధికారి డాక్టర్ అవినాష్, రెవిన్యూ అధికారి సేతుమాదవ్,డి.ఈ.లు పాల్గొన్నారు.

## సాంస్కృతిక పోటీలకు దరఖాస్తుల ఆహ్వానం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** స్వామి వివేకానంద జయంతి సందర్భంగా జాతీయ, రాష్ట్రస్థాయి యువ జనోత్సవాల్లో భాగంగా ఈనెల 28వ తేదీన జరిగే జిల్లా స్థాయి సాంస్కృతిక పోటీలకు యువ కళా కారులను ఆహ్వానిస్తున్నట్లు సెట్విన్ సీఈఓ డా.పి యశ్వంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీలు ఈనెల 28న ఉదయం 9.30 గంటలకు నరసింహ తీర్థం రోడ్డులోని ఎమరాల్డ్స్ డిగ్రీ, పీజీ కళాశాల జరుగుతాయన్నారు. జానపద గ్రూపు నృత్యాలు, జానపద గ్రూపు గీతాలు వాయిద్య కళాకారులతో సహా 10 మంది చొప్పున పాల్గొనవచ్చని తెలి పారు. కవిత్వం, ఇంగ్లీషు, హిందీ భాషలో ప్రక టన పోటీలు ఉంటాయని తెలిపారు. ప్రథమ స్థాయిలో గెలుపొందిన వారు రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారని పేర్కొన్నారు. ఈ పోటీలలో 16 నుంచి 29 ఏళ్ల వయస్సులోపు కలిగిన యువత పాల్గొనవచ్చని తెలిపారు. ఆసక్తి గల వారు ఈనెల 27వ తేదీ లోపు తమ పేర్లను పుట్టి తేదీ, పోటీలో పాల్గొనే అంశాలతో కూడి దరఖాస్తులను వాట్సాప్ నంబర్ 8341111687లో సంప్రదించాలని తెలిపారు.

## ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలు

**- పాములు కాలువ, కరిపేటి కాలువలలో జోరుగా ప్రవహిస్తున్న నీళ్లు- అధికారులను అప్రమత్తం చేసిన తాసిల్దార్ ఎన్ శరత్ బాబు**



**తడ, మేజర్ న్యూస్:** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ద్రోణి ప్రభావంతో తడ మండల పరిధిలో గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు పాములు కాలువ, కరి పేటి కాలువ కు భారీ వరద నీరు చేరుకోవడంతో కాలువలలో నీరు జోరుగా ప్రవహిస్తున్నాయి. మండలంలో కాదలూరు, వెండ్లూరుపాడు గ్రామాలకు వెళ్లే రోడ్డు మార్గంపై కొద్దిపాటి నీరు ప్రవహిస్తుంది. అల్పపీడన ప్రభావంతో భారీ వర్షాల వల్ల ఎక్కడ కూడా ప్రజలు ఇబ్బంది పడకూడదని వారికి అందుబాటులో ఉండి సహాయ చర్యలు ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తడ తాసిల్దార్ ఎం శరత్ బాబు మండలంలో ఉన్న రెవెన్యూ అధికారులకు, అన్ని శాఖల అధికారులకు అప్రమత్తం చేశారు. తుఫాను కారణంగా విఆర్వోలు కచ్చితంగా గ్రామాలలో పర్యవేక్షించా లని అక్కడ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు గురికాకుండా తగు చర్యలు తీసుకోవాలని, మత్స్యకారులు చాపల వేటకు వెళ్లకూడదని సూచించారు. ఉన్నతాధికా రుల ఆదేశాల మేరకు మండలానికి ఎన్ డి ఆర్ ఎఫ్ బృందాన్ని కూడా రప్పించినట్లు, బుధవారం మధ్యాహ్నం నుండి వర్షం తగ్గుముఖం పట్టడంతో ఎలాంటి ఇబ్బందులు లేవని ఆయన తెలిపారు.

## వరద బాధితులకు ఆహారం పంపిణీ



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి ఆదేశాలు మేరకు ఎస్సీ కాలనీలో వర్ష ప్రభావం వల్ల ఇబ్బంది పడుతున్న వారికి బియ్యం, కూరగాయలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వర్షాలకు నీటమునిగిన సిమెంట్ రోడ్డు

**- ప్రజలకు తీవ్ర ఇబ్బందులు**



**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** చిత్తూరు నగరంలోని సంతపేట నుంచి రామచంద్ర మిషన్ వరకు ఉన్న సిమెంట్ రోడ్డు కురిసిన వర్షాల కారణంగా పూర్తిగా నీటమునిగి పోయింది. ఈ రహదారిలో నీరు నిల్వ ఉండడంతో స్థానికులు, విద్యార్థులు, ఉద్యోగులకు తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నాయి. రోడ్డుపై ఎక్కడ చూసినా మురుగు నీరు, చెత్త పేరుకుపోవడంతో పాదచారులు ప్రమాదానికి గురయ్యే పరిస్థితి నెలకొంది. వర్షం ఆగిన తర్వాత కూడా నీరు తగ్గకపోవడం స్థానికులను ఆందోళనకు గురిచేస్తోంది. స్కూళ్లకు, కళాశాలలకు వెళ్లే విద్యార్థులు తడిసి ముద్దవుతుండగా, ఉద్యోగులు పనులకు వెళ్లడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వ్యాపారులూ కూడా ఈ సమస్యతో తీవ్రంగా నష్టపోతున్నారు. స్థానికులు పలుమార్లు మున్సిపల్ అధికారులకు, ప్రజా ప్రతినిధులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని వారు ఆరోపిస్తున్నారు. తక్షణమే శుభ్రపరచడం,నీరు నిల్వ ఉండకుండా డ్రైనేజీ వ్యవస్థను బలోపేతం చేయాలని బుధవారం ప్రజలు విజ్ఞప్తి చేశారు. వర్షాకాలంలో ప్రతి సంవత్సరం ఇదే సమస్య ఎదురవుతుండగా, శాశ్వత పరిష్కారం కోసం అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## భారీ వర్షాలతో శ్రీకాళహస్తి - పిచ్చాటూర్ రాకపోకల బంద్

**కేవీబీపురం మేజర్‌న్యూస్:** మూడు రోజుల కురుస్తున్న వర్షాలతో మంగళవారం కురిసినటు వంటి ఎడతెరిపిలేని వర్షంతో మండలంలోని పలు రోడ్లు వర్షపు నీటితో పొంగి పొల్లడం వలన రాకపోకులకు చాలా అంతరాయం ఏర్పడింది. మండల సబ్ ఇన్స్పెక్టర్ జి నరేష్, వారి బృందం ఎప్పటికప్పుడు వారి సేవలు అందిస్తూ అలాగే అత్యవసరం అయితే తప్ప ప్రజలు తమ ప్రయాణాలను నిలుపుకోవాల్సిందిగా చెప్పడం జరిగింది. మండలంలోని కోవనూరు వద్ద వర్షపు నీరు ఉధృతంగా ప్రవహిస్తున్న కారణంగా సబ్ ఇన్స్పెక్టర్ వారి బృందాలతో భారీ బందోబస్తుతో మండల ప్రజలను హెచ్చరిక చేస్తూ భారీ వర్షంలో కూడా తమ విధులను నిర్వర్తిస్తూ అప్పటికప్పుడు పరిస్థితులను ప్రాంగానికి తెలియజేస్తామని చెప్పడం జరిగింది. జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్లు సూచనల మేరకు సన్న జిల్లా యంత్రాంగం, రెవెన్యూ శాఖ అలాగే పోలీస్ శాఖ సిద్ధమై ఉండాలని సూచించడం జరిగింది.



# పొంగిపొర్లుతున్న వాగులు వంకలు...రాకపోకలకు ఇబ్బంది

### జనజీవనం అస్తవ్యస్తం... ప్రమాదపుటంచుల చెరువులు
### పర్యవేక్షించిన తహసిల్దారు బాబు

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా చిత్తూరు జిల్లా గంగాధర్ నెల్లూరు నియోజకవర్గం వెదురుకుప్పం మండలంలో మంగళవారం రాత్రి కుండపోత వర్షం కురిసింది. ఎడతెరపులేని వర్షం బుధవారం ఉదయం వరకు కురవడంతో మండలంలోని వాగులు వంకలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. మండలంలోని తంగేలిమిట్ట వద్ద ఉన్న చిత్తూరు-తిరుపతి దేవలంపేట రహదారిలో ఉన్న మధ్యల వంక ఉధృతంగా ప్రవహించడంతో రాకపోకలు ఇబ్బందులకు గురయ్యాయి. ద్విచక్ర వాహనదారులు పడరాని పాట్లు పడ్డారు. ఓ ద్విచక్ర వాహనదారుడు నీటి ఉధృతికి కొట్టుకొని పోయే పరిస్థితి ఏర్పడంతో కొంతమంది కాపాడి ఒడ్డుకు చేర్చారు. బస్సులును బుధవారం ఉదయం ఒక గంట పాటు నిలుపుదల చేశారు. అనంతరం బస్సులు తప్ప ఇతర వాహనాలు ఆ మార్గం గుండా ప్రయాణించకుండా వెదురుకుప్పం తహసిల్దారు బాబు పోలీసులను అప్రమత్తం చేశారు. అదేవిధంగా గుండుపల్లి వాగు ఉధృతంగా ప్రకటించడంతో రాకపోకలు బుధవారం ఉదయం రెండు గంటల పాటు స్తంభించిపోయాయి. యనమల మందు వాగు ఉధృతంగా ప్రవహించడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. నచ్చుకూరు రోడ్డు కోతకు గురి అయింది. మరికొన్ని గ్రామాల్లో ఇళ్లల్లోకి నీరు చేరి ప్రజలు ఇబ్బందులు పడ్డారు. ఆళ్ల మడుగు వాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. ప్రవాహం ఎక్కువగా ఉండటంతో వెదురుకుప్పం ఎస్సై వెంకటసుబ్బయ్య ప్రమాదపు హెచ్చరికలను జారీ చేశారు. ఇరిగేషన్ చెరువులకు పడ్డ గండ్లు గురించి అధికారులు లెక్కలు తీయాల్సి ఉంది. అల్పపీడన ప్రభావంతో మండలంలో జనజీవనం అస్తవ్యస్తంగా తయారైంది.





# భారీ వర్షాలు నేపథ్యంలో ఎమ్మెల్యే అధికారులతో టెలి కాన్ఫరెన్స్

### విపత్తును ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలి
### లోతట్టు ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు చేర్చండి
### ఆహారం, నిత్యవసరాలు సరఫరా చేయండి



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** భారీ వర్షాలు కురుస్తుండడంతో నియోజకవర్గంలో లోతట్టు ప్రాంతాలలో అధికారులు సహాయచర్యలు చేపట్టాలని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి అధికారులకు సూచించారు. బుధవారం అన్ని డిపార్ట్మెంట్లు అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. భారీవర్షాలు నేపథ్యంలో ఎమ్మెల్యే బొజ్జలసుధీర్ రెడ్డి నియోజకవర్గంలో ప్రభుత్వ అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. భారీ వర్షాలు కారణంగా సంభవించే విపత్తును ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలని సుధీర్ రెడ్డి ప్రభుత్వాధికారులకు సూచించారు. భారీవర్షాలు కారణంగా వాగులు, వంకలు పొంగే అవకాశం ఉన్నందున లోతట్టు ప్రాంత ప్రజలను పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి, లోతట్టు ప్రాంతాల ప్రజలను తరలించి సురక్షితంగా ఉంచాలన్నారు. ప్రభుత్వ భవనాలను పునరావాస కేంద్రాలుగా వాడుకోవాలని అవి సరిపోకపోతే ప్రైవేటు భవనాలను కూడా తీసుకొని ప్రజలను సురక్షితంగా ఉంచాలన్నారు. పునరావాస కేంద్రాల్లో ఆహారం ఏర్పాట్లు చేయటానికి కూడా సిద్ధంగా ఉండాలన్నారు. వాగు, నది పరివాహక ప్రాంతాల్లో ఉన్న రోడ్లను ప్రజలు ఉపయోగించకుండా మరొక రోడ్డు మార్గానికి రవాణాను మళ్లించాలన్నారు. అత్యవసర పరిస్థితుల్లో తప్ప మిగతా అవసరాలకు ప్రజలు బయటకు రాకుండా చూడాలన్నారు. ఈ భారీ వర్షాలను సమర్థవంతంగా ఎదుర్కొని ఎటువంటి ప్రాణ, ఆస్తినష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. దురదృష్టవశాత్తు జరిగే ప్రమాదాలను ఎప్పటికప్పుడు తెలియజేయాలన్నారు. వరద ప్రభావిత ప్రాంతం,లోతట్టుప్రాంత ప్రజలకు ఆహారం నిత్యావసరాలు సరఫరా చేయాలన్నారు.

# నాయుడుపేట పోలీస్‌స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన ఎస్పీ

### పోలీస్ స్టేషన్ ఆవరణాన్ని పరిశీలించి రికార్డుల తనిఖి
### పట్టణ పరిధిలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పనితీరుపై ఆరా

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** నాయుడుపేట పోలీస్‌స్టేషన్‌ను తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు బుధవారం తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను, స్టేషన్ పరిధిలో నమోదు అవుతున్న, నమోదైన కేసుల వివారలు, స్టేషన్ రికార్డ్‌లు తనిఖీ చేసి కేసుల దర్యాప్తు విషయం




లో అధికారులు అలసత్వం వహించవద్దని, ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా బాధితుల పట్ల తక్షణమే స్పందించాలని, ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో వుంటూ ప్రజల సమస్యలను తీర్చాలని సూచించారు. పెట్రోలింగ్ సమయంలో పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీ షీటర్లను ప్రతి రోజు తనిఖీ చేయాలని ఆయన కోరారు. సైబర్ నేరాలు, ఫేక్‌లోన్ యాప్‌ల గురించి ప్రజలకు విస్తృతం అవగాహన కల్పించి సైబర్ నేరాలకు అడ్డుకట్ట వేయాలనీ, మహిళలు వృద్ధులు చిన్నపిల్లల సంబంధించిన ఫిర్యాదులకు పోలీస్‌స్టేషన్ అండగా ఉండి సత్వరం పరిష్కరించాలన్నారు. తరచు గ్రామాలు పర్యటిస్తూ ప్రజలతో మమేకమవుతు ప్రజలకు చట్టాల మీద, డయల్ 100, షీ టీమ్స్, సైబర్ నేరాలు, ట్రాఫిక్ నియమాలు తదితర అంశాల మీద అవగాహన కల్పించాలని అన్నారు. వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో ఏవైనా అత్యవసర పరిస్థితులు తలెత్తినప్పుడు తక్షణ స్పందన ఇవ్వడానికి పోలీస్ శాఖ సిద్ధంగా ఉండాలని నదులు, వాగులు, చెరువుల వద్ద పికెట్లు ఏర్పాటు చేసి రాత్రి-పగలు నిరంతర గస్తీ నిర్వహించాలి. లోతట్టు ప్రాంతాలు, నదీ పరివాహక ప్రాంతాల ప్రజలను ముందుగానే అప్రమత్తం చేసి, అవసరమైతే పునరావాస కేంద్రాలకు తరలించాలి. వరదల తీవ్రత, రహదారుల పరిస్థితి, ప్రజలు చిక్కుకుపోయిన ప్రాంతాలపై నిఘా కోసం డ్రోన్ సేవలు సిద్ధంగా ఉంచాలి. రెవెన్యూ, పంచాయతీ రాజ్, నీటిపారుదల, విద్యుత్ తదితర శాఖలతో సమన్వయం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా ముందస్తుగా చర్యలు తీసుకోవాలన్నారు.డీఎస్పీ చెంచు బాబు, నాయుడుపేట అర్బన్ సీఐ బాబి, రూరల్ సీఐ సంగమేశ్వరరావు, పోలిస్ సిబ్బంది పాల్గొన్నారు.

# యనమల మంద చెరువుకు గండి

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని యనమల మంద గ్రామ సమీపంలో ఉన్న యనమలమంద చెరువుకు గండి పడినట్లు స్థానికులు తెలిపారు. మంగళవారం రాత్రి నుండి కురుస్తున్న వర్షాలు కారణంగా చెరువుకు నీరు సమృద్ధిగా చేరి గండిపడినట్లు చెప్పారు. గండిపడడంతో నీరు వృథాగా పోతుందని, అధికారుల స్పందించి నీటిని అరికట్టాలని కోరారు.



# వర్షాలతో ప్రజలకు ఇబ్బందులు తలేత్తకుండా వేగంగా చర్యలు తీసుకోండి

### సంతపేటలో పర్యటించిన ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్
### గత పాలకుల నిర్లక్ష్యంతోనే ఇప్పుడు ఈ అవస్థలు

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** వర్షాల కారణంగా నగర ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా వేగంగా చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం ఎమ్మెల్యే సంతపేట ప్రధానరహదారి, తోటపాళ్యం ప్రాంతాల్లో పర్యటించారు. ప్రధానంగా ఎగువున చెరువుల నుంచి వస్తున్న నీరుసంతపేట ప్రధాన రహదారిపైన, వీధుల్లో ప్రవహిస్తుండడంతో ఈ నీటిని వివిధ మార్గాల్లో మళ్లించేందుకు చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. సంతపేట ప్రధాన రహదారిలో కరుమారియమ్మ గుడి వద్ద రోడ్డుపై ఏర్పాటు చేసిన తత్కాలిక కల్వర్టర్‌ను పరిశీలించారు. వీధుల్లో పర్యటించి పరిశీలించి పరిస్థితిని సమీక్షించారు. పలుచోట్ల కాలువలు చిన్నవిగా ఉండడం, పూడి పోవడం గమనించి సత్వరం చర్యలు తీసుకోవాలని నగరపాలక అధికారులను ఆదేశించారు. సంతపేట ప్రధాన రహదారి పక్కన ఉన్న కాలువను వెడల్పు చేయాలని అధికారులను ఆదేశించారు. సత్వరమే పనులు ప్రారంభించాలన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వం నగరంలో అభివృద్ధి పనులు పట్టించుకోలేదని.. కాలువలు నిర్మించలేదని దీంతో వర్షాలు అధికంగా కురిసిన సమయంలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. కూటమి ప్రభుత్వం ప్రజల సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకుంటుందని.. వర్షపునీరు ఎక్కడ నిలవకుండా శాశ్వతచర్యలు చేపడుతామన్నారు. కార్యక్రమంలో మేయర్ ఎస్.అముద, కమిషనర్ పి.నరసింహ ప్రసాద్, ఎంహెచ్వో డా. లోకేష్, ఎంఈ వెంకటరామి రెడ్డి, ఏసీపీ నాగేంద్ర, తెదేపా నగర అధ్యక్షుడు నరేష్, నాయకులు ఈశ్వర్, మురుగేష్, మోహన్ రెడ్డి, అశోక్, రాము, మురళి, సురేష్ ఉదయ్, మధు పాల్గొన్నారు.




# తిరుమలలో కుండపోత వర్షం... భక్తులకు తప్పని తిప్పలు




**తిరుమల, మేజర్‌న్యూస్:** నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో గత మూడు రోజులుగా తిరుపతి జిల్లా, నెల్లూరు జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. తిరుమలలో కుండపోత వర్షం విడవకుండా పడుతుండటంతో తిరుమల శ్రీవారి దర్శనార్థం తిరుమలకు చేరుకున్న భక్తులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. దీపావళి సందర్భంగా వరుస సెలవులు రావడంతో భక్తులు స్వామి వారి దర్శనార్థం తిరుమలకు భారీగా చేరుకున్నారు. భక్తులు బస చేయడానికి వసతి గదుల సదుపాయం లేక పోవడంతో భక్తులు యాత్రికుల వసతి సముదాయలలో, బయట ఇతర ప్రాంతాలలో భక్తులు తల దాచుకుంటున్నారు. అలాగే తిరుమల స్వామివారిని దర్శనం చేసుకున్న అనంతరం వెలుపలకు వచ్చిన భక్తులు ఈ భారీ వర్షం కారణంగా తడిసి ముద్ద అవుతున్నారు. భారీ వర్షాలతో పాటు చలి తీవ్రత కూడా అధికంగా ఉండడంతో చిన్నారులు, వృద్ధులు చలికి వణికి పోతున్నారు. భారీ వర్షంకారణంగా శ్రీవారి ఆలయం ముందు మీరు నిలిచిపోతుంది. అధికారులు ఎప్పటికప్పుడు ప్రత్యామ్నాయం ఏర్పాట్లను చేస్తున్నారు. వర్షాల కారణంగా తిరుమల తిరుపతి ఘాట్‌రోడ్డులో కొండ చరియలు విరిగి పడే ప్రమాదం ఉండటంతో టీటీడీ అధికారులు తగిన చర్యలు తీసుకుంటున్నారు. అలాగే పాపవినాశనం, ఆకాశగంగా, శిలాతోరణం, శ్రీవారి పాదాలు చూడడానికి వెళ్లే భక్తులు కూడా తగు జాగ్రత్తలతో వెళ్లాలని ప్రసార మాధ్యమాల ద్వారా టీటీడీ అధికారులు భక్తులకు తెలియజేస్తున్నారు. గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా తిరుమల కొండ చరియలలోని నీరు తిరుపతిలోని మాల్వాడిగుండం, కపిలి తీర్థంలోకి చేరడంతో కపిలతీర్థంలోని పుష్కరిని జలకలను సంతరించుకుంది. ఈ అల్పపీడనం ప్రభావంతో తిరుపతి జిల్లా, నెల్లూరు జిల్లాలోని కొన్ని ప్రాంతాలలో భారీ నుంచి అతి భారీ వర్షాలు మిగతా జిల్లాలలో పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు పడే అవకాశం ఉందని పేర్కొన్నారు.

# ఉమ్మడి చిత్తూరు జిల్లాలో వాన వాన

(మొదటి పేజీ తరువాయి)

దీంతో చిత్తూరు, తిరుపతి జిల్లాలకు వాతావరణ శాఖ అధికారులు రెడ్అలెర్ట్ ప్రకటించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఇప్పటికే జిల్లా ఇన్చార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్ తో పాటు చిత్తూరు తిరుపతి జిల్లాల కలెక్టర్లు సూచించారు. జిల్లా కలెక్టరేట్ కార్యాల యాలతో పాటు నియోజకవర్గ కేంద్రాలలో కూడా కంట్రోల్ రూమ్ లను ఏర్పాటు చేసి 24గంటలు పర్యవేక్షించేందుకు ఉద్యోగులను నియమించారు. రెండు జిల్లాల ఎస్పీలు కూడా పోలీసు అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశాలు జారీ చేశారు. తిరుపతి, చిత్తూరు నగరాలలోని లోతట్టు ప్రాంతాలన్నీ జలమయమయ్యాయి. ఆయా నగరాలలో మున్సిపల్ కమిషనర్లు సహాయక చర్యలు చేపట్టడంలో నిమగ్నమయ్యారు.

**పొంగి పొర్లుతున్న వాగులు వంకలు...** ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా బుధవారం తెల్లవారుజాము నుండి ఎడతెరిపి లేకుండా గాలులతో కూడిన వర్షం కురుస్తుండడంతో వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి. గ్రామీణ ప్రాంతాలలో కొన్నిచోట్ల మట్టితో కట్టిన ఇళ్ళు నేలమట్టమయ్యాయి. ఇప్పటివరకు ఉమ్మడి జిల్లాలో ఎక్కడ ప్రాణనష్టం సంభవించలేదు. వర్షం పడుతుండడంతో ఉమ్మడి జిల్లాలోని పలు ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో అంధకారంలోకి వెళ్లిపోయాయి. గ్రామీణ ప్రాంత రోడ్లు గుంతల మయంగా ఉండడంతో వర్షపు నీటితో గుంతల మయంగా మారి అటు వాహనదారులకు పాదాచార్లకు తీవ్ర ఇబ్బందులు నెలకొన్నాయి. తెల్లవారుజాము నుండి వర్షం పడుతుండడంతో చిరు వ్యాపారులకు తీవ్ర ఆటంకంగా ఏర్పడింది. అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ఇళ్లల్లో నుంచి ప్రజలు ఎవరు బయటకు రాకూడదని అధికారులు పదేపదే చెబుతుండడంతో చాలా వరకు ఇలాగే పరిమితమయ్యారు.



**విద్యాసంస్థలకు సెలవు....** భారీ వర్షాలు కురుస్తున్నందున చిత్తూరు, తిరుపతి జిల్లాల కలెక్టర్లు ఉమ్మడి జిల్లాలోని ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థలకు బుధవారం సెలవు ప్రకటించారు. వర్షపు నీరు అండర్ బ్రిడ్జిలలో నిల్వ ఉండకుండా ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. బుధవారం రాత్రికి కూడా భారీ వర్షం కురిస్తే గురువారం కూడా సెలవు ఇచ్చే అవకాశం ఉందని ఉపాధ్యాయులు చెబుతున్నారు.

**నీటితో నిండిన ప్రాజెక్టులు....** ఉమ్మడి చిత్తూరు జిల్లా వ్యాప్తంగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ప్రాజెక్టులన్ని నీటితో నిండిపోయాయి. తిరుమలలోని అన్ని ప్రాజెక్టులు నీటితోనిండిపోయాయి. శేషాచలం అడవుల్లోని వర్షపు నీరు అంతా కపిల్ తీర్థం జలపాతంలోకి వచ్చి చేరుతోంది. తిరుమల రెండు ఘాట్రోడ్లలో వర్షం ప్రభావంతో కొండచర్యలు విరిగిపడే అవకాశం ఉన్నందున వాహనదారులు అత్యంత జాగ్రత్త వహించాలని టిటిడి అధికారులు సూచించారు.

**చిత్తూరు, తిరుపతి నగరాలలో లోతట్టు ప్రాంతాలు జలమయం....** ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తుండడంతో తిరుపతి చిత్తూరు నగరాలలోని లోతట్టు ప్రాంతాలన్నీ జలమయమయ్యాయి. లోతట్టు ప్రాంతాల ప్రజలను పునరావస కేంద్రాలకు అధికారులు తరలించారు. తిరుపతి మున్సిపల్ కమిషనర్ మౌర్య ఎప్పటికప్పుడు అధికారులకు ఆదేశాలు జారీ చేస్తూ ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలక్కుండా చూడాలని ఆదేశాలు జారీ చేశారు. అండర్ బ్రిడ్జిలలో నీరు నిలవకుండా చూడాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశాలు ఇవ్వడంతో పాటు ఆమె పరిశీలించారు. సహాయక చర్యలకోసం నగరపాలక సంస్థ కార్యాలయంలో టోల్ ఫ్రీ నంబర్ను ఏర్పాటు చేశారు. నగరంలోని డిఆర్ మహల్, ఆర్సి రోడ్డు, బాలాజీ కాలనీ అండర్ బ్రిడ్జిలను కమిషనర్ పరిశీలించారు.

**చిత్తూరు, తిరుపతి జిల్లాలకు రెడ్అలర్ట్...** బంగాళాఖాతంలో పడిన అల్పపీడనం కారణంగా చిత్తూరు తిరుపతి జిల్లాలలో ఆకస్మిక వరదలు వచ్చే అవకాశం ఉన్నందున వాతావరణ శాఖ అధికారులు తిరుపతి, చిత్తూరు జిల్లాలకు రెడ్ అలర్ట్ ప్రకటించారు. దీంతో రెండు జిల్లాలలోని ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని అధికారులు ఆదేశాలు జారీ చేశారు. వాయుగుండంగా మారే అవకాశం ఉన్నందున జిల్లాలోని అధికారులను జిల్లా ఇన్చార్జి మంత్రి సత్యప్రసాద్ అధికారులను అప్రమత్తం చేశారు. అవసరమైతే లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆదేశించారు. మత్స్యకారులు ఎవరు చేపల వేటకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ఎక్కడెక్కడ వాగులు, వంకలు పొంగుతాయో అక్కడి ప్రజలకు ముందస్తు హెచ్చరికలు జారీ చేయాలని సూచించారు. ప్రజా రవాణాకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలు చేపట్టాలని ఇన్చార్జి మంత్రి ఆదేశాలు జారీ చేశారు.

**ప్రజలను అప్రమత్తం చేసిన ప్రజాప్రతినిధులు...** ఉమ్మడి చిత్తూరు జిల్లా వ్యాప్తంగా ఎడతెరిపిలేని వర్షం కురుస్తుండడంతో ఆయా నియోజకవర్గాలలోని ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని ఎవరు ఇళ్లల్లో నుంచి బయటకు రాకూడదని ఆయా నియోజకవర్గ ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు ప్రజలకు పదేపదే సూచనలు చేస్తున్నారు. లోతట్టు ప్రాంతాలలోని ప్రజలు ప్రభుత్వం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు.

**నీట మునిగిన పంట, పొలాలు...** తిరుపతి జిల్లాలోని తూర్పు మండలాలలో వర్షాల కారణంగా వ్యవసాయ పంట పొలాలు నీటమునగాయి. దీంతో రైతన్నలు లబోదిబోమంటూ తామ వేసుకున్న పంటలు నీటమునగడంతో ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. శ్రీకాళహస్తి, వెంకటగిరి, సూళ్లూరుపేట, నాయుడుపేట, గూడూరు, చంద్రగిరి నియోజకవర్గాల్లోని పంట పొలాలకు వర్షాల వల్ల కొంత నష్టం ఏర్పడిందని రైతులు వాపోతున్నారు. వర్షాల వల్ల కొన్ని నియోజకవర్గాల్లో విద్యుత్ అంతరాయం ఏర్పడింది. శాఖ అధికారులు అప్రమత్తమై విద్యుత్ అంతరాయం లేకుండా మరమ్మత్తులు చేపట్టారు.

**చిట్టమూరులో అత్యధిక వర్షపాతం నమోదు...** తిరుపతి జిల్లాలోని చిట్టమూరు మండలంలో 57.5 మిల్లీమీటర్ల, నాయుడుపేట మండలంలో 48.6, వాకాడు మండలంలో 42.2, ఓజిలి మండలంలో 39.8, గూడూరు మండలంలో 37.6, చిల్లకూరు మండలంలో 38.2, తిరుపతి అర్బన్ మండలంలో 22మి.మీ, తిరుపతి రూరల్లో 18.2మి.మీ, చంద్రగిరి మండలంలో 18.2మి.మీ చొప్పున తిరుపతి జిల్లాలోని 34 మండలాల్లోను, పాకాల మండలంలో 32.2. చిన్నగొట్టికల్లు మండలంలో 32.2 మి.మీ అత్యల్ప వర్షపాతం నమోదైంది.

## మేఘ నిర్లక్ష్యం జాతీయ రహదారిపై ట్రాఫిక్ కష్టాలు

### పై వంతెన వద్ద వాహన కష్టాలు... మండల ప్రధాన రహదారిపై అగచాట్లు

**గూడూరు, మేజర్న్యూస్:** 16వ నంబర్ జాతీయ రహదారిపై చిల్లకూరు సమీపంలో వర్షం పడితే వాహనదారుల కష్టాలు వర్ణణాతీతంగా మారుతున్నాయి. జాతీయ రహదారిపై వరగలిక్రాస్ రోడ్డు కూడలి వద్ద ఆరు వరుసల పైవంతెన నిర్మాణ పనులు సాగుతున్నాయి. మేఘ సంస్థ వంతెన నిర్మాణ పనులు చేస్తోంది. అదేవిధంగా వరగలి క్రాస్ రోడ్డు నుంచి కృష్ణపట్నం పోర్టుకు నాలుగు వరుసల రహదారి నిర్మాణం కూడ మేఘ సంస్థే చేపట్టింది. మేఘ నిర్మాణ చేస్తున్న జాతీయరహదారి పైవంతెనతో పాటు సాగరమాలరహదారి నిర్మాణంలోనూ సంస్థ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తుండడంతో వాహనదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వంతెననిర్మాణం సాగుతూ ఉన్నా ప్రత్యామ్నాయ రహదారి నాసిరకంగా చేయడంతో గుంటలుగా మారి వాహనదారులు అవస్థలు పడుతున్నారు. ఇటీవల తరచూ వర్షం పడుతుండడంతో వంతెన నిర్మాణ ప్రాంతంలో వర్షపు నీళ్లు నిలిచిపోయి వాహనాలు నిలిచి పోతున్నాయి. చిన్నపాటి వర్షానికే ఈ ప్రాంతంలో వాహనాల ఇంజనల్లు మునిగి పోయే లోతున నీళ్లు నిలిచి పోతున్నా నిర్మాణం చేస్తున్న మేఘ సంస్థ వర్షపు నీళ్లు పోయేందుకు చర్యలు సకాలంలో చేపట్టక అవస్థలు పడుతున్నారు. ఇప్పటికే పది రోజుల వ్యవదిలో మూడు సార్లు రహదారి కూడలి వద్ద గంటల తరబడి ట్రాఫిక్లో వాహనదారులు అవస్థలు పడ్డారు. పోలీసులు ఆ ప్రాంతంలో చేరి ట్రాఫిక్ సరిచేస్తున్నా మేఘసంస్థ ప్రతినిధులు వేడుకచూస్తున్నారన్న విమర్శలు వ్యక్తమవుతన్నాయి. 50 నుంచి 60 టన్నుల సామర్థ్యంతో వెళుతున్న ఈ టిప్పర్లు, ఇతర మిక్సింగ్ లారీల కారణంగా మండల ప్రధాన రహదారి చిద్రమై పోయినా మేఘ సంస్థ ప్రతినిధులకు చీమ కుట్టినట్టైనా ఉండడం లేదు. ఇటీవల మండలంలో సాగుతున్న సాగరమాల, క్రిస్సిటీ నిర్మాణ పనులు చూసేందుకు వచ్చిన కలెక్టర్కు కూడా మండలప్రజలు తమ ఆవేదన తెలియచేశారు. భారీవర్షాలు కురిసే సమయం ముందున్నందున కనీస మరమ్మతులైనా చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు. మేఘ సంస్థ ఇకనైనా జాతీయ రహదారి పైవంతెన నిర్మాణ ప్రాంతంలో ట్రాఫిక్కు అంతరాయం లేకుండా చేయడంతోపాటు మండల ప్రధాన రహదారిపై కనీస మరమ్మతులు చేయాలని కోరుతున్నారు.



## కుంట్రపాకంలో రోడ్లు జలమయం



**తిరుపతి రూరల్, మేజర్న్యూస్:** తిరుపతిరూరల్ మండలం కుంట్రపాకం గ్రామపంచాయతీలో కురుస్తున్న వర్షాలకి రోడ్లు గ్రామపంచాయతీ పరిధిలో కొన్ని కాలనీలు జలమయమయ్యాయి. దీనికి కారణం కుంట్రపాకం పరిధిలో చెరువు కింద లేఔట్లు వేసి కుంట్ర పాకం చెరువులోకి నీళ్లు పారుదల లేకుండా లేఔట్ వేయడంతో కురిసిన వర్షపు నీరు పంచాయతీ పరిధిలోని దళితవాడ పరిధిలోకి రావడంతో గ్రామస్తులు అవస్థలుపడ్డారు. దీనికి సంబంధించిన పంచాయతీ అధికారులు పట్టించుకోవడంలేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు.

## పంట పొలాలను నాశనం చేస్తున్న గజరాజు

### కంటిమీద కునుకు లేకుండా ఇబ్బందులు పడుతున్న రైతాంగం
### సకాలంలో స్పందించని అటవీ అధికారులు

**చంద్రగిరి, మేజర్న్యూస్:** గత ఆరునెలలుగా పంట పొలాలపై ఏనుగుల దాడులు తీవ్రమౌతున్నాయి. అటవీప్రాతంలో నుంచి పంట పోలాలపై పడి అందినంత తిని పంటలను తొక్కుతూ నాశనం చేస్తున్నాయి. పంట కోతకు సిద్ధంగాఉన్న సమయంలో ఏనుగులు దాడులతో రైతన్నలు తీవ్రంగా నష్టపోతున్నారు. మండలంలోని యల్లంపల్లి, చిన్న రామాపురంలోని అటవీసమీపంలోని పంట పొలాలపై మంగళవారం రాత్రి ఏనుగుల గుంపు చేరుకున్నాయి. రాత్రి ఏనుగులను గుర్తించిన గ్రామస్తులు అటవీ అధికారులకు సమాచారం అందించారు. రెండు గంటల పాటు అటవీ అధికారులు రాకపోవడంతో పంట పొలాలను తొక్కి నాశనం చేసినట్లుగా గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



రంగంపేటలో ఉంటున్న అధికారులు రాకపోవడంతో రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీసం 5కిలో మీటర్ల దూరం రావడానికి అధికారులకు ఇంత సమయం పట్టుతుందా అని అధికారులను నిలదీశారు. చివరకు అర్ధరాత్రి తర్వాత గ్రామస్తులు, అటవీ అధికారులు సంయుక్తంగా బాణాసంచా పేల్చుతూ, కేకలు వేయడంతో ఏనుగులు అడవుల్లోకి వెళ్లిపోయాయి. అయితే రాత్రులు ఏనుగులు వచ్చే అవకాశం ఉండటంతో యల్లంపల్లితో పాటు పరిసర అటవీ సమీప గ్రామ ప్రజలు భయాందోళన చెందుతున్నారు. రాత్రిపూట కంటిపై కునుకు లేకుండా పరుగులు తీయాల్సిన పరిస్థితి ఏర్పడింది. అటవీశాఖ అధికారులు మాత్రం రైతుల పంటలను కాపాడేందుకు తీసుకునే చర్యలు శూన్యం.

**గతంలో ఏనుగుల దాడిలో ఓ ఉప సర్పంచ్ మృతి...** ఏనుగులు పంట పొలాలను నాశనం చేస్తున్నాయని ఇటీవల శేషపురం చెందిన తెలుగు యువత నాయకులు ఉపసర్పంచ్ రాకేష్ పంటపొలాల్లో కెళ్ళి ఏనుగులు నియంత్రించే క్రమంలో ఏనుగుల దాడిలో మృతి చెందిన ఘటన తెలిసిందే. ఇలా రైతులు మృతి చెందుతున్నా అధికారులు ఏనుగుల దాడులను నివారించడంలో పట్టించుకోవడంతో స్థానికులు విమర్శలు చేస్తున్నారు. ఇకనైనా సంబంధిత అటవీ శాఖ అధికారులు స్పందించి ఏనుగుల దాడుల నుంచి పంటపొలాలు నాశనం కాకుండా చర్యలు తీసుకొని రైతులకు అందుబాటులో ఉండాలని స్థానికులు అభ్యర్థిస్తున్నారు. అయితే అధికారులు ఎంతవరకు స్పందిస్తారు వేచి చూడాలి మరి.

## మండలంలో 86.6 మి.మీ వర్షపాతం

### ఎన్టీఆర్ జలాశయం 4 గేట్లు ఎత్తి దిగువకు వరద నీరు విడుదల

**పెనుమూరు, మేజర్న్యూస్:** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావం వల్ల గురువారం రాత్రి కురిసిన భారీ వర్షం పెనుమూరు మండలంలో 86.6 శాతం వర్షపాతం నమోదయిందని వ్యవసాయ అధికారులు తెలిపారు. ఈ భారీ వర్షం వల్ల ఎన్టీఆర్ జలాశయానికి ఎగువనున్న మండలాల్లో వరద నీరు భారీగా ఎన్టీఆర్ జలాశయానికి చేరుకుంది. ప్రస్తుతం దక్షిణఅండమాన్కి ఆనుకుని ఆగ్నేయ బంగాళాఖాతంలో సముద్రమట్టానికి 5.8 కి.మీ ఎత్తులో ఉపరితల ఆవర్తనం కొనసాగుతోంది. దీని ప్రభావంతో మరో 24 గంటల్లోపు (మంగళవారం రాత్రివరకు) ఆగ్నేయ బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని ఏపీ విపత్తు నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ తెలిపారు. తర్వాత మరో 48 గంటల్లో (అక్టోబర్ 22 బుధవారం లేదా 23 గురువారం) అల్పపీడనం బలపడి వాయుగుండంగా మారే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ప్రజలు ఈవారం అప్రమత్తంగా ఉండాలని... రైతులు వ్యవసాయ పనుల్లో ముందుజాగ్రత్త చర్యలు చేపట్టాలని సూచించింది. ఎన్టీఆర్ జలాశయం నుండి సుమారు 850 క్యూసెక్కులు నీటిని 4గేట్లు తెరిచి దిగువకు విడుదల చేశారు. అదే విధంగా ముందస్తు జాగ్రత్తలు భాగంగా దిగువ ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని, చిత్తూరు పెనుమూరు మార్గమధ్యంలోని కలవగుంట జలాశయం వద్ద భద్రత ఏర్పాట్లు చేయాలంటూ రెవెన్యూ పోలీస్ అధికారులకు ఆదేశాలు జారీ చేశామని ఇరిగేషన్ అధికారులు తెలిపారు. ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు ఎప్పటికప్పుడు ఎన్టీఆర్ జలాశయం నీటి సామర్థ్యాన్ని పర్యవేక్షిస్తున్నారు. అలాగే మండలంలో కురిసిన భారీ వర్షం వల్ల వంకలు వాగులు పొంగిపొర్లుతున్నాయి. పలు గ్రామాల్లో రైతులు సాగుచేస్తున్న వరినారు వర్షం వల్ల నేలకొరిగాయి. దీంతో వ్యవసాయ రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. మంగళవారం రాత్రి నుంచి బుధవారం ఉదయం వరకు కురుస్తున్న వర్షం వల్ల వాగుల ద్వారా చెరువులకు నీరు అందుతుంది.



## బంగాళాఖాతంలో వరుస అల్పపీడనాలు

- కుండపోతగా వర్షాలు
- ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
- భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు తగు జాగ్రత్తలు చర్యలు చేపట్టాలి
- ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు



**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడుతున్న వరుస అల్పపీడనాల వల్ల అవి మరింత బలపడి జిల్లాలో కుండపోత వర్షాలు కురుస్తున్నాయి.రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ సూచనల మేరకు ప్రజల అప్రమత్తంగా ఉండాలి.అతి భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు జాగ్రత్త చర్యలు తీసుకోండి,మరీ ముఖ్యంగా సీజనల్ ప్రబలకుండా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు తగు జాగ్రత్తలపై దృష్టి పెట్టండని, వంకలు, వాగులు, నదులు పొంగిపొర్లుతున్నాయని, చెరువులు, కుంటలు నిండుకుండలా మారాయి.పిల్లలను వాటి వద్దకు వెళ్లనివ్వకుండా తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలని అధికారులకు ప్రజలకు చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు సూచించారు.

## అధికారులకు సమాచారం అందించండి



**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** ఉపరితల ఆవరణం తో కురుస్తున్న భారీ వర్షాలు కారణంగా ఎక్కడైనా వరదలు వంకలు పొంగిపొర్లుతుంటే తక్షణమే అధికారులకు సమాచారం అందించాలని మండల తాసిల్దార్ మధుసూదన్ రావు కోరారు. బుధవారం భారీ వర్షాల నేపథ్యంలో ఎంపీడీవో శ్రీనివాసులు ,ఎస్సై భక్తవత్సలం, ఇరిగేషన్ అధికారులు కలసి రాయలచెరువును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయల చెరువులో మొత్తం సామర్థ్యం 7 టీఎంసీలు కాగా ప్రస్తుతం 30 శాతం నీరు ఉందన్నారు ఎటువంటి ప్రమాదం లేదని తెలిపారు వర్షాలకు పూరీళ్లలో పాకలో వంటివి డ్యామేజ్ అయితే తమ దృష్టికి తీసుకొస్తే ఐదు నిమిషాల్లో సంఘటన స్థలానికి చేరుకొని ఎమ్మెల్యే సహకారంతో నష్టపరిహారం చెల్లించడానికి కృషి చేస్తామన్నారు. ప్రజలు అత్యవసరం సమయాల్లో మాత్రమే ప్రయాణాలు చేయాలని ఎస్సై భక్తవత్సలం సూచించారు. వంకలు దాటే ప్రయత్నం చేయరాదన్నారు ప్రజలకు ఏమైనా అత్యవసరం అయితే 100 కు ఫోన్ చేసి తమ దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రామచంద్రాపురం మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.


**పొంగిపొర్లుతున్న పెద్దేటి వాగు**

**– బీరకనుమ స్మశానం వద్ద ప్రవహించే నార్వలకు గండి**



ఉపరితల ఆవర్తనం తో కురిసిన భారీ వర్షాలకు పెద్దెట్టు వాగు పొంగిపొర్లతు ప్రవహిస్తుంది పెద్దెట్టు వాగు కు అనుబంధ నారవులు బీరకణం స్మశానం వద్దనున్న నారవులకు గండిపడి పొలాలపై వరద నీరు ప్రవహిస్తుంది. ఎమ్మెల్యే పులివర్తి నాని ఆదేశాల మేరకు మండల తాసిల్దార్ మధుసూదన్ రావు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు తిరుమలరెడ్డి, తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యదర్శి జెడి జగన్ రాయల్, మండల తెలుగుదేశం పార్టీ నాయకుడు విజయకుమార్ రెడ్డితో కలిసి గోకులాపురం చెరువు మురవను పెద్దేటి వాగును పరిశీలించారు వర్షాలకు గ్రామస్తులు తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు అత్యవసరం అయితే తప్ప ప్రయాణాలు చేయరాదని సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు మండల నాయకులు గ్రామాల్లోని ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణాపురం జలాశయం వద్ద గేట్లు ద్వారా నీటి విడుదల



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** మండలం అమ్మపల్లి పంచాయతీ పరిధిలో ఉన్న కృష్ణాపురం జలాశయంలో ఎగువన కురుస్తున్న అధిక వర్షాలు, ఇన్ఫ్లో కారణంగా, కార్వేటినగరం మండలం పరిధిలోని కృష్ణాపురం జలాశయం గేట్ల ద్వారా బుధవారం రాత్రి ఆరు గంటలకు నీటిని విడుదల చేయడం జరుగుతుంది. కావున ప్రజులు అందరూ అప్రమత్తత వహించి, కుశ స్తలి నది పరివాహక ప్రాంతంలోనికి వెళ్ళరాదు అని కోరడమైనది. జల వనరుల శాఖ ఏఈ భాస్కర్ రాజీవ్ తెలిపారు. ఇటు తమిళనాడు పోలీసులు ఆంధ్ర పోలీసులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. జలాశయాన్ని నీటిపారుదల శాఖ అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నారు.

## కార్యకర్తల సంక్షేమానికి జగన్ ప్రాధాన్యత పంచాయతీ కమిటీలు

**శాంతిపురం, మేజర్ న్యూస్:** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గతంలో ప్రజాసంక్షేమానికి ప్రాధాన్యత ఇచ్చినట్టే రానున్న కాలంలో కార్యకర్తల సంక్షేమానికి,రక్షణకు పెద్దపీట వేసి పార్టీ పటిష్టతకు జగన్ మోహన్ రెడ్డి కృషిచేస్తారని జిల్లా ఉపాధ్యక్షుడు కోదండ రెడ్డి స్పష్టం చేశారు బుధవారం చిన్నారి దొడ్డి 121 పెద్దూరు పంచాయతీలకు కమిటీల ఏర్పాటుకు సమావేశమయ్యారు. పంచాయతీల్లో కమిటీ మేంబర్లు



కీలకమని జిల్లా ఉపాధ్యక్షుడు అన్నారు ఈ పంచాయతీ కమిటీ పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు గ్రామస్థాయి పార్టీ బలోపేతానికి గ్రామ పంచాయతీ పార్టీ కమిటీల నియామకాన్ని చేపడుతు పార్టీకి కష్టపడే వారికి అధిష్టానం ఎప్పుడు గుర్తుపెట్టుకుంటుందని మండల పార్టీ కన్వీనర్ బుల్లెట్ దండుపాని అన్నారు. మండల పరిధిలోని పార్టీ సమావేశాలు ఏర్పాటు ఒక పంచాయతీకి 15 మందితో పంచాయితీ కమిటీలను ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ స్టేట్ డైరెక్టర్ కృష్ణమూర్తి నడింపల్లి చలపతి సర్పంచ్ వెంకట్రాంరెడ్డి రేణుక బాలసుబ్రమణ్యం నాయకులు మురుగేష్ మొగులేశ్వర్ గంగాధరం బాబు రెడ్డి రామకృష్ణ కృష్ణప్ప తదితరులు పాల్గొన్నారు.

## దోషులను కఠినంగా శిక్షించాలి - సంఘటనపై పోలీస్ విచారణ కొనసాగుతున్నది

**- జాతీయ మానవ హక్కుల కమీషన్ మెంబర్ విజయ భారతి సాయనీ**



**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** ఇటీవల చిత్తూరు అపోలో యూనివర్సిటీలో విద్యార్థినుల బాత్ రూమ్ లో రహస్య కెమెరాల వ్యవహారం పై పోలీస్ విచారణ కొనసాగుతున్నదని, దోషులను కఠినంగా శిక్షించాలని పోలీస్ వారిని కోరానని మానవ హక్కుల కమీషన్ మెంబర్ విజయ భారతి సాయనీ పేర్కొన్నారు. బుధవారం చిత్తూరు మురకంబట్టు లోని చిత్తూరు అపోలో యూనివర్సిటీని జాతీయ మానవ హక్కుల కమిషన్ మెంబర్ సందర్శించి యూనివర్సిటీ సిబ్బందితో తో సమీక్ష నిర్వహించారు. అనంతరం జాతీయ మానవ హక్కుల కమిషన్ మెంబర్ పాత్రికేయులతో మాట్లాడుతూ ఇటీవల చిత్తూరు అపోలో యూనివర్సిటీలో విద్యార్థినుల బాత్ రూమ్ లో రహస్య కెమెరాల వ్యవహారంను వార్తా పత్రికలు, టివి చానళ్ళ ద్వారా చూసి మానవ హక్కుల ఉల్లంఘున కింద సోమోటోగా తీసుకుని విచారణకు రావడం జరిగిందని తెలిపారు. సంఘటనకు సంబంధించి పోలీస్ విచారణ జరుగుతున్నదని, పూర్తి వివరాలను వెలువరించలేమని అన్నారు. అనుమానితులను పోలీస్ అరెస్ట్ చేయగా, ప్రస్తుతం బెయిల్ పై బయటకు వచ్చారని తెలిపారు. పోలీస్ అధికారులు పారదర్శకతతో విచారణను వేగవంతం చేసి దోషులను తొందరగా న్యాయస్థానం ముందు నిలిపి శిక్షపడేలా చూడాలని కోరామన్నారు. కళాశాలలో నియమాల ప్రకారం విద్యార్థుల సమస్యల పరిష్కారానానికి అంతర్గత కమిటీ ఏర్పాటు చేశారన్నారు. కళాశాల విద్యార్థులతో ముఖాముఖీ మాట్లాడగా సమస్యలేవీ లేవని తన దృష్టికి తీసుకువచ్చారన్నారు. వీరితో పాటు కళాశాల ఛైర్మన్, అధ్యపకులతో సమీక్షించడం జరిగిందన్నారు. ఈ సమీక్ష సమావేశంలో లైసెన్ ఆఫీసర్లు, ఎన్ జ్యోతి, హరినాథ్ రెడ్డి, విశ్వవిద్యాలయ ఉపకులపతి వినోద్ బట్, డి.ఎస్.పి, సాయినాథ్, సీఐ నిత్య బాబు,చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ నరేష్ రెడ్డి, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నగరంలో కమిషనర్ విస్తృత పర్యటనలు

**– వర్షాల నేపథ్యంలో ముందస్తు చర్యలు**



**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో కరుస్తున్న వర్షాల నేపథ్యంలో నగర కమిషనర్ పి నరసింహ ప్రసాద్ బుధవారం నగరంలో విస్తృతంగా పర్యటించారు. బుడమాల చెరువు నుంచి వస్తున్న నీటిని పరిశీలించారు. సంతపేట ప్రధాన రహదారి, డీబీ రోడ్డులో పర్యటించి అధికారులకు మార్గనిర్దేశం చేశారు. సంతపేటలో నీరు రోడ్డు మీదకు రాకుండా పైపులను ఏర్పాటు చేసే పనులను చేపట్టాలని అధికారులను ఆదేశించారు. వీధుల్లో వర్షపు నీటిని తొలగించేందుకు అవసరమైతే మోటార్ పంపుసెట్లు ఉపయోగించాలన్నారు. కాలువల్లో ఎక్కడా అడ్డంకులు లేకుండా తొలగించాలని, వర్షపు నీరు ఎక్కడా నిలువ లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం వీరభద్ర కాలనీ, ధర్మరాజుల గుడి, లిల్లీ బ్రిడ్జి, కైలాసపురం వంతెన ప్రాంతాల్లో నీవా నదిలో నీటి మట్టాలను పరిశీలించారు. ఉదయం వర్షాల పరిస్థితి, ముందస్తు అప్రమత్తత అంశాలపై ప్రజారోగ్య విభాగం, ఇంజనీరింగ్, ప్రణాళిక విభాగం అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి సూచనలు అందించారు. కార్యక్రమంలో ఎంహెచ్వో డా.లోకేష్, ఎంఈ వెంకటరామి రెడ్డి, ఏసీపీ నాగేంద్ర, శానిటరీ ఇన్స్పెక్టర్లు, వార్డు కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దెటి వంక చెరువును పరిశీలించిన ఏఈ

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** మండలంలోని అనుప్పల్లి పంచాయితీలో గల గోకులపురం గ్రామం వద్ద పెద్దేటివంకకు గత 30సంవత్సరాల క్రితం చెరువు నిర్మించడం జరిగింది. మూడు రోజులుగాకురిసిన వర్షానికి చెరువు నిండి మొరవ రావడంతో



ఇరిగేషన్ అధికారులు, తాసిల్దార్ మధుసూదన్ రావు, తెలుగు దేశం మండల పార్టీ ప్రెసిడెంట్ మేకల తిరుమల రెడ్డి పరిశీలించిచారు. ఈ సందర్భంగా తిరుమలారెడ్డి మాట్లాడుతు అధికారులతోచర్చించి నిధులు మంజూరు చేసి చెరువును అభివృద్ధికి కృషి చేస్తామన్నారు ఈ కార్యక్రమంలో మండల నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## దుబాయ్ ఎయిర్పోర్టులో సీఎంకు స్వాగతం పలికిన ఎంజీఎం గ్రూప్ డైరెక్టర్ డాక్టర్ గుడ్లూరు మయూర్



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్ :** విశాఖపట్టణం నవంబర్ 14,15 తేదీల్లో జరుగు ఇండస్ట్రియల్ ప్రమోషన్ మీట్ కొరకు పారిశ్రామికవేత్తలను ఆహ్వానించుటకు మూడు రోజులు దుబాయ్ పర్యటనకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రికి తిరుపతి జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ వైస్ ప్రెసిడెంట్ ఎంజిఎం గ్రూప్ డైరెక్టర్ డాక్టర్ గుడ్లూరు మయూర్ , శ్రీకాళహస్తి ఉన్నం చైతన్య నాయుడు, దుబాయ్ ఎన్ఆర్ఐ వింగ్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బ్రాహ్మణ సంఘం కార్పొరేషన్ చైర్మన్ బుచ్చి రామ్ ప్రసాద్ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి దుబాయ్ ఎయిర్ పోర్ట్ లో ఘనంగా స్వాగతం పలికారు.

## ఘనంగా అమిత్ షా పుట్టినరోజు వేడుకలు



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** కేంద్ర హోం మంత్రి అమిత్ షా 61వ పుట్టినరోజు వేడుకలు కస్తూర్బా గాంధీ కేంద్ర ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ డా.పీసీ రాయులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గాంధీ రోడ్డు లోని కస్తూర్బా గాంధీ కేంద్ర ట్రస్ట్ వద్ద బుధవారం జరిగిన పుట్టినరోజు వేడుకలకు ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర లీగల్ అడ్వైజర్ అజయ్ కుమార్ హాజరు కాగా డాక్టర్ పిసి రాయులు కలసి కేకును కట్ చేసి అందరికీ పంచి పెట్టారు. అనంతరం వెయ్యి మంది పేద ప్రజలకు అన్నదానం వితరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్ తో అమిత్ షా రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించి అత్యంత చిన్న వయసులోనే కోపరేటివ్ బ్యాంకు చైర్మన్, 2014లో కేంద్ర కోపరేటివ్ శాఖ మంత్రిగా దేశానికి సేవలందించాలన్నారు. 2019లో కేంద్ర హోమ్ శాఖ మంత్రిగా ఆయన సేవలు అందిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బండి మధుసూదన రెడ్డి, కార్యాలయ సిబ్బంది, నాయకులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో కార్తీక మాస పూజలు



**పెనుమూరు, మేజర్‌న్యూస్:** ఈనెల 21న అమావాస్యతో ఆశ్వయుజ మాసం ముగుస్తుంది. మరుసటి రోజునుంచి అంటే అక్టోబర్ 22వ తేదీన బుధవారం నుండి కార్తీక మాసం ప్రారంభమవుతుంది. నవంబర్ 20 వరకు కార్తీక మాసం కొనసాగుతుంది అని అర్చకులు తెలిపారు. ఈ మాసమంతా నదీ స్నానాలు, పూజలు, వ్రతాలు, ఉపవాసాలు, వనభోజనాలు తదితర కార్యక్రమాలతో అంతటా ఆధ్యాత్మిక వాతావరణం కనిపిస్తుంది. శివాలయాల్లో రుద్రాభిషేకాలు, అమ్మవారికి కుంకుమార్చనలు నిర్వహిస్తారు. తులసీ పూజలు, దీపారధన చేస్తారు. దీనిలో భాగంగా బుధవారం పెనుమూరులోని రామలింగేశ్వర స్వామి ఆలయం, కలవగుంట పంచాయతీ పరిధిలోని కల్వ పురుక్షేత్రం ఆలయం లలో కార్తీక మాస పూజలను ఘనంగా నిర్వహించారు. దీంతో ఉదయం నుండి మహిళా భక్తులు ఎంతో భక్తి శ్రద్ధలతో స్వామి వారికి ప్రత్యేక నిర్వహించారు. అలాగే ఆలయ ప్రాంగణంలోని రావి చెట్టు, ఉసిరి చెట్టు కింద ప్రత్యేక పూజలుతో పిండి దీపాలను వెలిగించి, దీపారాధన కార్యక్రమాలను నిర్వహించారు. దీంతో శివాలయాల్లో భక్తులతో కిటకిటలాడింది.

## రాయలపేట సచివాలయం తనిఖీ



**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** మండలంలోని రాయలపేట గ్రామ సచివాలయాన్ని పెద్దపంజాణి ఎంపీడీవో బాలాజీ బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం వర్షాలు కురుస్తున్నందున చెరువులు కుంటల వద్ద అప్రమత్తం గా ఉండాలన్నారు.అన్ని శాఖల సిబ్బంది సమన్వయంతో ముందు జాగ్రత్తలు తీసుకోవాలని , వేడిచేసి చల్లార్చిన నీటిని తాగేలా అందరికీ అవగాహన కలుగజేయాలని, పారిశుద్ధ్య నిర్వహణ కార్యక్రమాలను నిరంతరం కొనసాగించాలని సచివాలయ సిబ్బందికి సూచించారు. త్రాగునీరు కలుషితం కాకుండా క్షేత్రస్థాయిలో నిరంతరం సిబ్బంది పర్యవేక్షించాలని కూడా ఆయన తెలిపారు.

## చెక్ డ్యాం నిండటంతో ప్రజలు సంబరాలు

**కుప్పం, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని మిట్టపల్లి గ్రామంలో చెక్‌డ్యాం నిండి మరువ వెళ్లిన శుభ సందర్భంగా గ్రామ పంచాయతీ ప్రజలు, టిడిపి నాయకులు కలిసి జలహరతి ఇచ్చి సంతోషంతో సంబరాలు జరుపుకున్నారు. దూర దృష్టితో పంచాయతీ, గ్రామ ప్రజల ప్రయోజనాల కోసం చెక్ డ్యాంలను నిర్మించిన అభివృద్ధి ప్రదాత, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ హైదరవల్లి, టిడిపి సీనియర్ నాయకులు చలపతి , వి ఎస్ ఎస్ చైర్మన్ షబ్బీర్ భాష, ఎస్సీ సెల్ కుమార్, భూతించార్జ్ శివప్రసాద్, షరీఫ్ ఇతర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## భారీ వర్షాలకు నీట మునిగిన పంట పొలాలు




**తడ, మేజర్‌న్యూస్:** మండలంలో గత మూడు రోజులకు కురుస్తున్న భారీ వర్షాల కారణంగా పట్టు పొలాలు నీట మునిగాయి రబి సీజన్ మొదలు కావడంతో మండలంలో అధిక విస్తీర్ణంలో రైతులు వరి నాట్లు వేశారు నాట్లు వేసి రెండు మూడు రోజులు గడవక ముందే కురిసిన భారీ వర్షాలకు పంటలు నీటి మునిగాయి ఇప్పటికే చెరువుల్లో నీరు నిండుగా ఉండడంతో మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు చెరువులో నీరు అధికమయ్యాయి దీంతో వరద సంభవించే ప్రమాదం ఏర్పడి పంట పొలాలు నీటి మునగడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు పంట పొలాల్లో నీరు ప్రవహించడంతో పంటల దెబ్బతినే అవకాశం ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చెందుతున్నారు ప్రభుత్వ అధికారులు ఈ భారీ వర్షాల కారణంగా అప్రమత్తమై ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందుల గురికాకుండా తగు చర్యలు చేపడుతున్నారు.

## కలెక్టర్ ఆదేశాలు నారాయణ పాటించరా ?



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** జిల్లా కలెక్టర్ ఆదేశాలను నారాయణ విద్యాసంస్థలుకు వర్తించవా.? అని విద్యార్థి సంఘాల నేతలు ఆగ్రహించారు. జిల్లాలో భారీ వర్షాలు నేపథ్యంలో మంగళవారం రాత్రి స్కూల్లు, కాలేజీలకు కలెక్టర్ సెలవు ప్రకటించారు. జిల్లాలో అన్ని విద్యాసంస్థలు కలెక్టర్ ఆదేశాలతో సెలవు ప్రకటిస్తే ఆయన ఆదేశాలను లెక్కచేయకుండా బుధవారం యధావిధిగా నారాయణ విద్యాసంస్థల స్కూల్లు కళాశాలలు యధావిధిగా కొనసాగించారు. దీనిపై ఆగ్రహించిన విద్యార్థి సంఘాలు ఎంఆర్ పల్లి లోని ఆ శాఖ కార్యాలయం వద్ద వెంటనే నారాయణ విద్యాసంస్థల అనుమతులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అక్కడ ధర్నా చేసి తరగతుల నుంచి బయటకు వచ్చిన విద్యార్థులను సురక్షితంగా ఇంటికి పంపారు. నారాయణ విద్యాసంస్థలపై తక్షణమే జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకుంటూ గుర్తింపు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కలెక్టర్ ఆదేశాలను తుంగలో తొక్కిన నారాయణ విద్యాసంస్థలపై విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో డీఈఓ కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ ధర్నాలో ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జన్నే మల్లికార్జున, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శివ బాలాజీ, కుమార్, ఎన్ ఎల్ ఎస్ ఏ రాష్ట్ర అధ్యక్షులు సుందరరాజు, ఓబీసీ విద్యార్థి సంఘం రాయలసీమ అధ్యక్షులు ఉత్తరాది విజయ్, బజారి పాల్గొన్నారు.

## వర్షానికి తడుస్తున్న తోట్టంబేడు తహసిల్దార్ కార్యాలయం



**తొట్టంబేడు, మేజర్‌న్యూస్ :** తొట్టంబేడు తాహసిల్దార్ కార్యాలయం భారీ వర్షాల కారణంగా వర్షంతో తడిసిపోవడం జరిగింది. తాహసిల్దార్ కార్యాలయంలో సర్వేయర్ రూములో రికార్డులకు ప్లాస్టిక్ పొట్టలో కప్పి ఉన్నారు. కంప్యూటర్లుకు పట్టలు కప్పడం జరి గింది. తుఫాన్ ప్రభావంతో మండల ప్రజలు భద్రతకు రెవెన్యూ సిబ్బంది మండలంలో పర్యటిస్తున్నారు. ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి కొత్త రెవెన్యూ కార్యాలయ భవనం నిర్మించాలని మండల ప్రజలు కోరుతున్నారు.



## చెట్టుకు ఉరి వేసుకుని వృద్ధుడు మృతి

**పుంగనూరు మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని మర్లపల్లి గ్రామం నందు కాపురం ఉంటున్న పి మునిరత్నం(55) గ్రామ పరిసర ప్రాంతంలోని చెట్టుకు ఉరి వేసుకొని మృతి చెందారు గమనించిన స్థానికులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పోలీసులు పంచినామా నిమిత్తం మృతదేహాన్ని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు పూర్తి వివరాలు పోలీస్ దర్యాప్తులో తెలియాల్సి ఉంది.

## వర్షాలలో పంటల పరిరక్షణకు భద్రత చేపట్టాలి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** గత కొన్ని రోజులుగా ఎడతెరపు లేకుండా కురుస్తున్న వర్షాల ప్రభావం వల్ల పంటలకు నష్టం కలగకుండా పంటల పరిరక్షణకు పటిష్ట భద్రత చర్యలు చేపట్టాల ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. వర్షాలకు వివిధ పంటల్లో దెబ్బ తినకుండా రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను పద్ధతులను పద్ధతులను తెలియజేశారు. వేరుశనగ పంట ప్రస్తుతం గింజ గట్టిపడే దశ నుండి కోత దశ వరకు ఉంది. సాధ్యమైన చోట పొలాల నుండి అదనపు నీటిని వెంటనే తీసివేయాలి. తీసేసిన పంట పొలం మీద ఉన్నట్లైతే చెట్లను గట్టు మీద పెట్టినట్లైతే తడిచిన చెట్ల మీద ఉన్న నీరు పోయే అవకాశం ఉంది. 65-70 రోజుల పంటను ఆకుమచ్చ తెగులు, తుప్పు తెగులు ఆశించే అవకాశం ఎక్కువగా ఉంది. కాబట్టి వర్షం తగ్గిన వెంటనే టెబుకోనజోల్ 200 మి.లీ లేదా హెక్సాకొనజోల్ 400 మి.లీ ఏకరాకు పిచ్చికారి చేసుకోవాలి. పంట కోతకు సిద్దంగా ఉన్న చోట వర్షాలు ఆగెవరకు పంట కోత ఆలస్యం చేయాలి. కంది పంట ప్రస్తుతం పూతకు వచ్చే దశలో ఉన్నది. ఈ దశలో పొలంలో నీరు నిలబడినట్లైతే వేరుకుళ్ళు తెగులు ఆశించే అవకాశం ఉంది. వర్షం ఆగిన తర్వాత ఈ పంటకు ఎండు తెగులు శోకాకుండా ట్రైకోడర్మా విరిడి 10 గ్రా లేక కాపర్ ఆక్సీ క్లోరైడ్ 3 గ్రా లీటరు నీటికి కలిపి మొక్క మొదళ్ళు తడిచేలా పోసుకోవాలి. వరి నారుమళ్ళలో త్వరగా పుంజుకోవడానికి 5 సెంట్లు నారుమడికి 1 కిలో యూరియా ం 1 కిలో మ్యూరేట్ ఆఫ్ పోతాష్ పైపాటుగా వేయాలి. తర్వాత లీటరు నీటికి 2 గ్రా కార్బెండజిమ్ మాంకోజెబ్ కలిపి పిచ్చికారి చేయాలి. కోతకు సిద్దంగా ఉన్న వరి పొలాల్లో గింజలు మొలకెత్తకుండా లీటరు నీటికి 20 గ్రా ఉప్పు కలిపి పిచికారి చేయాలి. కూరగాయల తోటల్లో నీరు నిల్వ ఉంటే వేరు కుళ్ళు, కాండం కుళ్లు వస్తాయి. వెంటనే నీరు బయటకు పోయేలా ఏర్పాటు చేయాలి. తెగుళు నివారణ కు గాను కాపర్ ఆక్సీక్లోరైడ్ 3 గ్రా లేదా మాంకోజెబ్ 2.5 గ్రా లీటరు నీటిలో కలిపి పిచికారీ చేసు కోవాలి. ఆకు తినే పురుగులు, తామర పురుగులు, తెల్ల దోమ ఉధృతి ఎక్కువగా ఉంటుంది. వర్షము ఆగిన తర్వాత పురుగుల నివారణకు ఇమిడాక్లోప్రిడ్ 0.3 మి.లి.,లీ లేదా థయోమేథాక్సమ్ 0.25 గ్రా.లీ పిచికారీ చేసుకోవలెను. పండ్ల తోటల్లో మట్టి నీటిని తొలగించండి. వేర్ల చుట్టూ నీరు నిల్వ లేకుండా చేయండి. నీటి నిల్వ వల్ల వేర్లు కుళ్లిపోతాయి. పండ్ల తోటల సంరక్షణకు దెబ్బతిన్న కొమ్మలను తొలగించండి.

## యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** నేడు సమాజంలో జరిగే పరిణామాలపై అవగాహన పెంచుకొని యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి, లక్ష్యం వైపు అడుగులు వేస్తూ విజయం వరిస్తుందని మహిళా పోలీస్ స్టేషన్ సీఐ తమీమ్ అహ్మద్ అన్నారు. తిరుపతి మహిళా పోలీసు శక్తి టీం ఆధ్వర్యంలో బుధవారం శ్రీవేంకటేశ్వర జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సి. ప్రకాష్ బాబు అధ్యక్షతన



విద్యార్థులకు పలు విషయాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి సీఐ తమీమ్ అహ్మద్ హాజరై మాట్లాడుతూ విద్యార్థులు నైతిక విలువలను పెంచుకొని ఇతరులతో ఎలా మెలగాలో ప్రతి జీవితంలో ఏర్పరుచుకోవాల్సిన లక్ష్యాలను తెలియజేశారు. భవిష్యత్తులో చదువు అవసరం, బయట ప్రపంచంలో పోటీని ఎలా తట్టుకోవాలి, భవిష్యత్తు పట్ల అవగాహన పెంచుకోవాలో విషయాలను తెలిపారు. అపరిచిత వాట్సాప్ వీడియో కాల్స్, తెలియని లింక్స్ పై క్లిక్ చేయడం, ఫైనాన్షియల్ ఫ్రాడ్, చైల్డ్ పోర్నోగ్రఫీ, సైబర్ క్రైమ్, లోన్ యాప్స్, బెట్టింగ్ యాప్స్, ర్యాగింగ్, ఈవ్ టీసింగ్ కు పాల్పడితే శిక్షకు గురవుతారన్నారు. చెడు వ్యసనాలకు దూరమైతేనే ఉన్నత లక్ష్యాలు సాదించగలరని, అభివృద్ధి చెందుతున్న సాంకేతికతను మంచికి వినియోగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ రోహిణి, సుశీల, పార్వతి, సిబ్బంది పూర్ణిమ, ఆశ, స్వప్న, అధ్యాపకులు పి.ప్రియవర్ధన బాబు, కె.కృష్ణ కిషోర్, డా. సి.ఎల్.చెన్నా రెడ్డి, డా. పి.ప్రసాద్, ఎమ్.యశోధ పాల్గొన్నారు.

## వానలకి అప్రమత్తంగా ఉండండి



**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకి అధికారులు అప్రమత్తంగా ఉండాలని పాకాల మండల అధికారులు సూచించారు. బుధవారం పాకాల మండలం జనరల్ మీటింగ్ సర్వసభ సమావేశం నిర్వహించారు. ప్రతి ఒక్క డిపార్ట్మెంట్ గురించి క్షుణ్ణంగా అధికారులు సమస్యలను గురించి అడిగి తెలుసుకోవడం జరిగింది. చాలామంది మండల స్థాయి అధికారులు జనరల్ మీటింగ్ సమావేశానికి రాకుండా తన ఆఫీసులో పనిచేస్తున్న కింద స్థాయి సిబ్బందిని పంపించారు. మండల స్థాయి అధికారులుమీటింగ్ కు హాజరైతే తన శాఖకు సంబంధించిన వివరణ ఇచ్చే వారని, కానీ జనరల్ బడీ మీటింగ్కు హాజరైన వారు తమ శాఖకు సంబంధించిన పూర్తి సమాచారం చెప్పలేకపోతున్నారని ప్రజాప్రతినిధులు వాపోయినారు. రెవిన్యూ, ఉపాధి హామీ పథకం, వెటర్నరీ కొన్ని శాఖలకు సంబంధించిన తమ అభివృద్ధి కార్యక్రమాలను సమస్యలను వెల్లడించడం జరిగింది. అనంతరం పాకాల డిసిసి బ్యాంక్ కృష్ణమునేని సావిత్రి ప్రభాకర్ నాయుడు మాట్లాడుతూ మండల పరిధిలో రైతులు డిసిసి బ్యాంక్ రుణాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## శ్రీరామ విలాస సభను సందర్శించిన ఎమ్మెల్యే గురజాల

**చిత్తూరు ప్రతినిధి, మేజర్ న్యూస్:** చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ బుధవారం సాయంత్రం సంతపేటలోని పురాతన "శ్రీరామ విలాస సభ"ను సందర్శించారు. సభ నిర్మాణం, నాటి ప్రముఖుల ఫోటోలు, లోపలి ఆలయాలను తిలకించారు. చిత్తూరు వారసత్వ సంపదకు సాక్ష్యాలుగా నిలిచిన ఇలాంటి పురాతన, జ్ఞాపకాలను పదిలం చేసే దిశగా చర్యలు తీసుకుంటామన్నారు. దాతల సాయంతో శ్రీరామ విలాస సభకు పూర్వ వైభవం తెచ్చేందుకు కృషి చేస్తామన్నారు.



## భారీ వర్షాలు కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- రాష్ట్ర సాంస్కృతిక విభాగం కార్యనిర్వాహక కార్యదర్శి నెమల్లూరు బుజ్జి**



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్ :** ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి ఆదేశాలతో పట్టణ అధ్యక్షులు విజయకుమార్ సూచనలతో భారీ వర్షాలు కారణంగా ప్రజలను అప్రమత్తం చెయ్యడానికి, వారికి ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూడటానికి రాష్ట్ర సాంస్కృతిక విభాగం కార్యనిర్వాహక కార్యదర్శి నెమళ్ళూరు బుజ్జి తన యూనిట్ పరిదిలోని ఎన్టీఆర్ నగర్, పూసలవీధి, దేవరమిట్ట, సాతానుపాళ్ళెం లో పర్యటించడం జరిగింది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షం కారణంగా లోతట్టు ప్రాంతాలలో వున్న ఇళ్ళలోకి వర్షపు నీరు రావటం జరిగింది. మున్సిపల్ అధికారులతో మాట్లాడి నీటిని బయటకు తోలారు. వర్షాలకు దెబ్బతిన్న ఇళ్ళను సచివాలయం సిబ్బంది సహాయంతో పరిశీలించి వారికి ప్రభుత్వం మరియు ఎమ్మెల్యే అండగా వుంటారని భరోసా ఇచ్చారు. ఎన్టీఆర్ నగర్ కొండపైన పూరి గుడిసెలో నివాసం వుంటున్న నిరుపేద ఐన పసుపులేటి రమణమ్మ నివాసం వుంటున్న పూరి గుడిసె భారీ వర్షాలు కారణంగా ధ్వంసం అయ్యింది. తెలుగుదేశం పార్టీ నాయకులు నెమళ్ళూరు బుజ్జి, శివకుమార్, సచివాలయ విఆర్ఒ రేవతి, ఋతురాణి వెళ్లి పరిశీలించి ఎమ్మెల్యే చొరవతో ప్రభుత్వం తరపున ఆదుకొనే విధంగా ప్రయత్నిస్తామని వారికి దైర్యం చెప్పి వారిని వర్షం పూర్తిగా తగ్గెవరకు పునరావాస కేంద్రానికి పంపడం జరిగింది.

## పేదలకు దుప్పట్లు పంపిణీ



**పెళ్లకూరు, మేజర్ న్యూస్:** ఎమ్మెల్యే డా. నెలవల విజయ్ శ్రీ జన్మదిన సందర్భంగా మండలంలోని శిరసనంబేడు గ్రామానికి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు వారి గ్రామంలోని గిరిజన వాడ నందు దుప్పట్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు నీటి సంఘం అధ్యక్షులు వేలూరు రమేష్ రెడ్డి, నాయకులు మల్లు ప్రసాద్,శిరసనంభేటీ సుందర్ రామి రెడ్డి, కాంద్ర రమణయ్య,పెళ్లకూరు శ్రీనివాసులు, గడ్డం పోలి రెడ్డి, మల్లు కృష్ణయ్య, వేలూరు మహేంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కపిలేశ్వరాలయంలో హెూమ మహెూత్సవాలు ప్రారంభం

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి కపిలేశ్వరస్వామివారి ఆలయంలో బుధవారం



గణపతి హెూమంతో విశేష పూజ హెూమ మహెూత్సవాలు ప్రారంభమయ్యాయి. కార్తీక మాసాన్ని పురస్కరించుకుని ఆలయంలో నెల రోజుల పాటు హెూమ మహెూత్సవాలు నిర్వహిస్తున్నారు. గణపతి హెూమం చేయడం వల్ల జీవితంలో ఎదురయ్యే విఘ్నాలు తొలగుతాయని అర్చకులు తెలిపారు. ఉదయం పంచమూర్తులకు పాలు, పెరుగు, తేనె, చందనం, విభూదితో విశేషంగా స్నపన తిరుమంజనం నిర్వహించారు. సాయంత్రం గణపతిపూజ, పుణ్యాహవచనం, వాస్తుపూజ, పర్యగ్నికరణం, మృత్సంగ్రహణం, అంకురార్పణ, కలశస్థాపన, అగ్నిప్రతిష్ఠ, గణపతి హెూమం, లఘు పూర్ణాహుతి నిర్వహించారు. అక్టోబర్ 22, 23 తేదీలలో గణపతి స్వామి వారి హెూమం జరుగనుంది. అక్టోబర్ 24 – 26 వరకు శ్రీ సుబ్రమణ్యస్వామివారి హెూమం, అక్టోబర్ 24 నుండి 26వ తేదీ వరకు శ్రీసుబ్రమణ్య స్వామివారి హెూమం మూడు రోజుల పాటు ఘనంగా జరుగనుంది. అక్టోబర్ 27న దక్షిణ మూర్తి హెూమం అనంతరం సాయంత్రం 5.30 గంటలకు శ్రీ వల్లీ దేవసేన సమేత సుబ్రమణ్యేశ్వర స్వామి వార్ల కల్యాణోత్సవం నిర్వహిస్తారు. అక్టోబర్ 28న నవగ్రహ హెూమం జరుగనున్నాయి. అక్టోబర్ 29న కాలభైరవ హెూమం జరుగనుంది. అక్టోబర్ 30 నుండి నవంబర్ 07వ తేదీ వరకు శ్రీ కామాక్షి అమ్మవారిహెూమం (చండీహెూమం), నవంబరు 08 నుంచి 18వ తేదీ వరకు కపిలేశ్వర స్వామివారి హెూమం(రుద్రహెూమం) నిర్వహించను న్నారు. నవంబరు 18న మహా శివరాత్రి, శ్రీ శివపార్వతుల కల్యాణోత్సవం నిర్వహిస్తారు. గృహస్తులు రూ.500 చెల్లించి ఒక రోజు హెూమంలో పాల్గొనవచ్చు. గృహస్తులకు ఒక ఉత్తరీయం, ఒక రవికె, అన్నప్రసాదం అందజేస్తారు. నవంబర్ 19న ధర్మ శాస్త్ర హెూమం, నవంబర్ 20వ తేదీన శ్రీచండికేశ్వరస్వామి వారి హెూమం, త్రిశూలస్నానం, పంచమూర్తుల తిరువీధి ఉత్సవం నిర్వహించనున్నారు. పవిత్రమైన కపిలతీర్థంలోని శ్రీకపిలేశ్వరస్వామివారి క్షేత్రంలో హెూమాల్లో పాల్గొనడం ఎంతో పుణ్యఫలమని అర్చకులు



వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీఈఓ నాగరత్న, సూపరింటెండెంట్ కె.వి.చంద్రశేఖర్, టెంపుల్ ఇన్ స్పెక్టర్ రవికుమార్, ఆలయ అర్చకులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా గంగమ్మ గుడి చైర్మన్ మహేష్ యాదవ్ జన్మదిన వేడుకలు





**తిరుపతి, మేజర్‌న్యూస్:** శ్రీ తాతయ్యగుంట గంగమ్మ ఆలయ చైర్మన్ నైనార్ మహేష్ యాదవ్ జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు చెప్పేందుకు అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు క్యూ కట్టారు. ఆయన ఇంటి వద్ద అభిమానులు భారీ కేకును కట్ చేసి కార్యకర్తలకు, ఆయన అభిమానులకు పంచిపెట్టారు. మహేష్ యాదవ్‌కు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు కేక్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యేతో పాటు శాప్ చైర్మన్ రవి నాయుడు, మాజీ తుడా చైర్మన్, సినీ నిర్మాత ఎన్‌వి.ప్రసాద్, డిప్యూటీ మేయర్ ఆర్సి మునికృష్ణ, తిరుపతి కోపరేటివ్ టౌన్ బ్యాంక్ మాజీ చైర్మన్ పులిగోరు మురళీ కృష్ణారెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యదర్శులు దంపురి భాస్కర్ యాదవ్, పుష్పావతి యాదవ్, టిడిపి నగర అధ్యక్షులు వట్టికుంట చిన్నబాబు, టిడిపి రాష్ట్ర నేత జేబి శ్రీనివాస్, జనసేన పార్టీ నగర అధ్యక్షులు రాజారెడ్డి, టిటిడి మాజీ అధికారి చిన్నంగారి రమణ, కార్పొరేటర్ అన్నా అనిత, టిడిపి బీసీ సెల్ నాయకుడు సుబ్బుయాదవ్, టిడిపి జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మధ్యాహ్నం చైర్మన్ మహేష్ యాదవ్ ఇంటి వద్ద అతిథులకు విందు ఏర్పాటు చేశారు.

## భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి

**ఎక్కడ కూడా ఎలాంటి ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరగకుండా చూడాలి**
**కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్‌ను పరిశీలించిన ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్ నగరపాలక సంస్థ కమిషనర్ మౌర్య**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** జిల్లాలో భారీ వర్షాల నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అమరావతి నుంచి హెూమ్ మంత్రి అనిత అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించగా జిల్లా కలెక్టరేట్ నుండి ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్ నగరపాలక సంస్థ కమిషనర్ మౌర్య డిఆర్ఓ నరసింహులు సంబంధిత లైన్ డిపార్ట్మెంట్ శాఖ అధికారులతో కలిసి పాల్గొన్నారు. ఇన్చార్జి జాయింట్ కలెక్టర్ నగరపాలక సంస్థ కమీషనర్ హెూం మంత్రికి వివరిస్తూ.. ఈశాన్య రుతుపవనాల ప్రభావం వలన జిల్లాలో భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండేలా అన్నిచర్యలు చేపడుతున్నామన్నారు. శ్రీకాళహస్తి సూళ్లూరుపేటలో ఎక్కువ శాతం వర్షపాతం నమోదయిందని, తడ, వాకాడు, కోట తీర ప్రాంతంలో కూడా ప్రత్యేక శ్రద్ధ పెట్టి ఎప్పటికప్పుడు అక్కడ పరిస్థితిని తెలుసుకోవడం పాటు పునరావాస హెల్త్ క్యాంప్‌లు ఏర్పాటు చేశామన్నారు. జిల్లా, డివిజన్, మండల స్థాయిలలో భారీ వర్షం నేపథ్యంలో కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేశామన్నారు. రేణిగుంటలో ఎక్కువ వర్షపాతం వలన అక్కడ కొన్ని కాలనీలోని లోతట్టు ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించామన్నారు. ఎక్కడ వర్షపు నీరు నిల్వ లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అనంతరం ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్ లైన్ డిపార్ట్మెంట్ అధికారులతో మాట్లాడుతూ భారీ వర్షం కారణంగా జిల్లాల్లో ఎలాంటి ఆస్తి ప్రాణ నష్టం జరగకుండా ఉండాలని తెలిపారు. ఎలాంటి విద్యుత్తు అంతరాయం లేకుండా సంబంధితశాఖ వారు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని తెలిపారు. పీహెచ్సీ సెంటర్లో డాక్టర్లు ప్రజలకు అందుబాటులో ఉండాలని, మెడికల్ క్యాంపులు ఉండేలా చూసుకోవాలని తెలిపారు. అన్ని శాఖాధికారులు అప్రమత్తంగా ఉండి, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలోని డ్యాములు నీటి నిల్వ స్థాయిని తెలుసుకుంటూ ఇరిగేషన్ శాఖ వారు పర్యవేక్షించాలన్నారు. రేపు కూడా వర్షాలు అధికంగా ఉండడం వలన జిల్లాలోని అన్ని పాఠశాలలు కళాశాలలో సెలవు ప్రకటించడం జరిగిందని తెలిపారు. అనంతరం కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్‌ను పరిశీలించి ఎప్పటికప్పుడు వర్షపాత నమోదు వివరాలను, రిపోర్టులను తెలియజేసేలా ఉండాలని తెలిపారు.

## వైష్ణవ భక్తాగ్రేసులకు శ్రీవారి అప్పపడి

**శ్రీవారు తమ భక్తులకు స్వయంగా పంపే ప్రసాదం**

**తిరుమల, మేజర్‌న్యూస్:** వేంకటేశ్వర స్వామివారి అనాదికాలపరంపరగా కొనసాగుతున్న వైష్ణవ సాంప్రదాయాల్లో ఒకటైన అప్పపడి నివేదన విశిష్టమైన ఆచారం. భక్తుల పట్ల తమ అపార కరుణను ప్రతిఫలింపజేస్తూ శ్రీవారు స్వయంగా తమ భక్తులకు ప్రసాదాన్ని పంపించే



ఆచారంగా దీనిని భావిస్తారు. స్వామివారి సేవలో తరించిన వైష్ణవ భక్తాగ్రేసుల వర్ష తిరు నక్షత్రోత్సవాలను పవిత్ర దినాలుగా వ్యవహరించడం కద్దు. అందులో భాగంగా ఈ మాసంలో ఎంతోమంది శ్రీ వైష్ణవాచార్యుల తిరు నక్షత్రోత్సవాలు ఉన్నాయి. తిరుపతిలోని శ్రీ గోవిందరాజస్వామి ఆలయంలో అక్టోబర్ 24న తిరుమల నంబి శాత్తుమొర, అక్టోబర్ 27న మణవాళ మహాముసుల శాత్తుమొర, అక్టోబర్ 30న వేదాంత దేశికుల శాత్తుమొర నిర్వహించనున్నారు.

**తిరుమల నంబి....** తిరుమల నంబి శ్రీవారి భక్తి పరంపరలో ప్రముఖ శ్రీవైష్ణవ ఆచార్యులు. 11వ శతాబ్దంలో జీవించిన ఆయన శ్రీ వేంకటేశ్వరునికి నిత్యసేవ చేయడమే జీవిత ధర్మంగా భావించిన మహాభక్తుడు. ఆకులతో నీటిని కొండపైకి తీసుకెళ్లి స్వామివారికి సేవ చేసిన సేవామూర్తిగా ఆయన ప్రసిద్ధి చెందారు.

**మణవాళ మహాముసులు....** మణవాళ మహాముసుల వారు 15వ శతాబ్దానికి చెందిన ప్రముఖ శ్రీవైష్ణవ ఆచార్యులు. రామానుజీయ విశిష్టాద్వైత సిద్ధాంతాన్ని ప్రజల్లో విస్తరించి, గురుపరంపర పరిరక్షణలో అపూర్వ కృషి చేసి "శిష్య తిలకము" అనే బిరుదు పొందిన మహెూన్నత ఆచార్యులు.

**వేదాంత దేశికులు....** వేదాంత దేశికుల వారు 13–14వ శతాబ్దాలకు చెందిన మహానుభావ శ్రీవైష్ణవ ఆచార్యులు, తత్వవేత్తలు, కవులు. విశిష్టాద్వైత సిద్ధాంతాన్ని రక్షించి, ప్రచారం చేసి, "కవి తార్కిక సింహం", "వేదాంతాచార్యులు" వంటి బిరుదులు పొందారు. సంస్కృతం మరియు తమిళంలో 120కు పైగా గ్రంథాలు రచించిన వీరు శ్రీరామానుజాచార్యుల ఉపదేశాలను ప్రపంచవ్యాప్తంగా స్థిరపరచిన మహామహులు. వీరి వర్ష తిరు నక్షత్రోత్సవాల సందర్భంగా తిరుమల శ్రీవారి ఆలయం నుండి శ్రీ గోవిందరాజస్వామి ఆలయానికి అప్పపడిని పంపడం సాంప్రదాయంగా వస్తోంది. తమ భక్తులకు స్వామి వారు స్వయంగా ప్రసాదాలను పంపే ఆచారంగా దీనిని భావిస్తారు.ఈ పడిలో 51 అప్పాలు, పచ్చ కర్పూరం, గంధపు చెక్క ఉంచి తిరుమల అర్చకులు, జీయర్ స్వాములు, అర్చకుల సమక్షంలో శ్రీవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు.ఈ పడిని పోటు పరిచారకులు ఆలయ నాలుగు మాడ వీధుల గుండా ఊరేగిస్తూ తిరుపతిలోని శ్రీ కోదండరామ స్వామి ఆలయానికి చేర్చుతారు. ఆయా సన్నిధికి చెందిన ఆచార్య పురుషుల శిష్యుల ద్వారా పడిని ఊరేగింపుగా తీసుకువెళ్లి గోవిందరాజస్వామి ఆలయంలో వెలసివున్న ఆయా ఆచార్యుల సన్నిధిలో శాత్తుమొర నిర్వహిస్తారు.

### విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్యలో చిత్తూరు జిల్లాలోని కింది మండలాల్లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన, యువకులు విలేకరులుగా కావలెను.

**పూతలపట్టు నియోజకవర్గం :**
1.పూతలపట్టు
**కుప్పం నియోజకవర్గం :**
1. రామకుప్పం.
**పలమనేరు నియోజకవర్గం :**
1.గంగవరం, 2.బైరెడ్డిపల్లి
**గంగాధర నెల్లూరు నియోజకవర్గం :**
1.గంగాధర నెల్లూరు
**సూళ్లూరుపేట నియోజకవర్గం :**
1.నాయుడుపేట

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్: 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్: 6301107116

## అట్టహాసన ఎద్దుల చంద్రశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలు



**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** మండలం లోని అనుప్పల్లి పంచాయతీ నుతూగుంటపల్లి గ్రామానికి చెందిన రామచంద్రపురం మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎద్దుల చంద్రశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పలువురు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు చంద్రశేఖర్ రెడ్డి కు శాలువా కప్పి కేక్ కట్ చేసి పలువురుకి పంచిపెట్టారు. ఈ సందర్భంగా చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి భార్య చెవిరెడ్డి లక్ష్మి మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో అందరినీ కలుపుకొని పోయే వ్యక్తి చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భాను కుమార్ రెడ్డి, మాధవరెడ్డి, బాబు, జడ్పిటిసి సభ్యురాలు ఢిల్లీ రాణి, రామచంద్రపురం మండల ఎస్ఎస్ఎల్ అధ్యక్షులు వెంకటేష్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కానాల శంకర్ రెడ్డి ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ జడ్పిటిసి శ్రీరాములు నాయుడు సేవలు మరువలేనివి

**- నివాళులర్పించిన నియోజకవర్గ సమన్వయకర్త కృపా లక్ష్మి**



**కార్వేటి నగరం (మేజర్ న్యూస్):** కార్వేటి నగరం సీనియర్ నాయకులు మాజీ జెడ్పిటిసి సభ్యులు శ్రీరాములు నాయుడు 8వ వర్ధంతి సందర్భంగా బుధవారం గంగాధర నెల్లూరు నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త కృపా లక్ష్మి నివాళులర్పించారు. కార్వేటి నగరం మండల కేంద్రంలోని ఎంపీపీ లతా బాలాజీ నాయుడు నివాసంలో శ్రీరాములు నాయుడు చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. మండల వ్యాప్తంగా సీనియర్ నాయకులు శ్రీరాముల నాయుడు చేసిన సేవలు ఎనలేనివని, పేద మధ్య తరగతి కుటుంబాల కృషికి ఎంతగానో సేవలందించారని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లతా, జిల్లా ప్రధాన కార్యదర్శి బాలాజీ నాయుడు, స్థానిక సర్పంచ్ ధనంజయవర్మ, పురంధర్, ఢిల్లీ, సీనియర్ నాయకులు రంగయ్య,ధనరాజ్ మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గంగన్నపాలెం బాలిరెడ్డి పాలెం గ్రామాల మధ్య ముందస్తు చర్యలు



**వాకాడు, మేజర్‌న్యూస్:** జిల్లాలో భారీ వర్షాలు కారణంగా వరదలు వల్ల ప్రజలు ముంపుకు గురి కాకుండా ఉండేందుకు బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు పాపారెడ్డి పురుషోత్తమ రెడ్డి ఎమ్మెల్యే ఆదేశాల మేరకు గ్రామాలు ముంపుకు గురికాకుండా సహాయ చర్యలు తీసుకుంటు న్నారు. మండలంలోని బాలిరెడ్డిపాలెం - గంగన్నపాలెం గ్రామాల మధ్య స్వర్ణముఖి నదిలో ఉధృతంగా వరద నీరు ప్రవహించడంతో రెండు గ్రామాల ప్రజలు ముంపుకు గురయ్యి ఇబ్బందులు పడకుండా ముందు జాగ్రత్తగా పురుషోత్తం రెడ్డి వంతెనకు ఇరువైపులా గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ ఆదేశాల మేరకు మట్టితో అడ్డుకట్టలు వేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈరోజు స్వర్ణముఖి నదిలో వరద ప్రవాహం ఎక్కువగా రావడంతో సునీల్ కుమార్ ఆదేశాల మేరకు గ్రామాల్లోకి వరద నీరు ప్రవహించకుండా అడ్డుకట్టలతో చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇరిగేషన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రగిరి వద్ద కళ్యాణ్ డ్యామ్ వరద నీరు నిండుకోవడంతో స్వర్ణముఖిలోకి వరద నీరు ప్రవాహం

**వాకాడు వద్ద స్వర్ణముఖి బ్యారేజ్ లో ఉధృతంగా వరద ప్రవాహం**
**భయాందోళనలో స్వర్ణముఖి నది పరివాహక ప్రాంత ప్రజలు**

**వాకాడు, మేజర్ న్యూస్ :** చంద్రగిరి వద్ద కళ్యాణ్ డ్యామ్ భారీ వర్షాల కారణంగా రిజర్వాయర్లలో నీరు నిండుకోవడంతో వాకాడ వద్ద స్వర్ణముఖి నదిలో వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తుంది. దీంతో వాకాడు మండల పరిధిలోని స్వర్ణముఖి నది పరివాహక ప్రాంతాల ప్రజలును రెవెన్యూ అధికారులు అప్రమత్తం చేశారు. వాకాడ వద్దనున్న స్వర్ణముకి బ్యారేజీ రిజర్వాయర్ లో నీరు ఉధృతంగా ప్రవహించడంతో ఇరిగేషన్ అధికారులు గేట్లు ద్వారా ఎత్తి వేసి వరద నీటిని సముద్రంలోకి వదులుతున్నారు. దీంతో రెవెన్యూ అధికారులు నదీ పరివాహక ప్రాంత ప్రజలను అప్రమత్తం చేశారు.



## పీ4 నక్కల కాలనీకి దాత డాక్టర్ రమేష్ నాథ్ ఆపన్న హస్తం

**- బడుగు బలహీన వర్గాల అభ్యున్నతియే నా ధ్యేయం**
**- డాక్టర్ రమేష్ నాథ్ లింగుట్ల**



**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** ఇటీవల రెండు రోజులుగా కురుస్తున్న ఎడతెరిపి లేని వర్షాలకు తిరుచానూరు సమీపంలోని కలెక్టర్ ఆఫీస్ పక్కన ఉన్నటువంటి నక్కల కాలనీ లోతట్టు ప్రాంతంలో ఉండడం మూలంగా నక్కల కాలనీ వీధుల్లో మోకాళ్ల లోతు నీళ్లు నిలిచిపోయి ఇళ్లలోకి నీళ్లు చేరి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవడం చూసి చలించిన %ూ%4 పథకం ద్వారా నక్కల కాలనీని దత్తత తీసుకున్న రీచ్ గ్లోబల్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ రమేష్ నాథ్ లింగుట్ల గారు నేను దత్తత తీసుకున్న నక్కల కాలనీక ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకూడదు అనే లక్ష్యంతో వెనువెంటనే అని వెను వెంటనే జిల్లా అధికారులకు ఫోన్ చేసి రీచ్ గ్లోబల్ ఫౌండేషన్ ప్రతినిధి డాక్టర్ మొర్రిమేకల దేవరాజులును కాలనీ కి పంపించి అక్కడి ప్రజలకు కావాల్సినటువంటి నిత్య,అత్యవసరాలను తీర్చడంతో పాటు అధికారుల తక్షణ సహకారంతో నక్కల కాలనీలో నిలువ ఉన్నటువంటి నీటిని బయటికి వెళ్లేలా JCB యంత్రాలను ఉపయోగించి బయటకు నీటిని తోడి పోసి అక్కడి ప్రజలకు నివాస యోగ్యం గా చేయడమే కాకుండా కాలనీలో నివసిస్తున్న వృద్ధులు, వికలాంగులు, బాలింతలు,గర్భిణీలు , దినసరి పూసల ను అమ్ముకునే కూలీలు అందరికీ దాదాపు 300 మందికి హెూటల్ నుంచి రుచికరమైన మధ్యాహ్న భోజనం ఏర్పాట్లు చేసి సమాజంలో అందరూ సమానం గా జీవించాలని , నేను దత్తత తీసుకున్న కాలనీ ని అభివృద్ధి పథం లో చూపడమే నా జీవిత సంకల్పం అని కాలనీ అభివృద్ధికి నాకు అన్ని వేళలా సహకరిస్తున్న జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు గారికి జిల్లా పంచాయితీ అభివృద్ధి అధికారి సుశీలా దేవి మేడంకి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. దాత డాక్టర్ రమేష్ నాథ్ లింగుట్ల స్పందించినటువంటి తీరు మాకు అందిస్తున్న సహాయం ఈ జన్మకి మేము మరువలేమని కాలనీ నాయకులు రాజ్ కుమార్, శీను,శంకర్, గరామణి తదితరులు తెలియ జేశారు.మధ్యాహ్నం ఆహార పంపిణీ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ నుంచి ధనుంజయ నాయుడు,డాక్టర్ సుధాకర్ నాయుడు, డాక్టర్ చంద్రశేఖర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## తిరుపతి పరపతిని, ప్రజల ప్రాణాలను కాపాడండి

**- ప్రభుత్వానికి కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షుడు గౌడపేరు చిట్టిబాబు వినతి**



**తిరుపతి రెవెన్యూ, మేజర్ న్యూస్:** బంగాళాఖాతంలో అల్పపీడనం తుఫానుగా మారిన కారణంగా గత కొద్ది రోజులుగా వర్షాలు పడుతున్నాయని నేటి నుంచి మరో రెండు రోజులపాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో తిరుపతి పరపతిని కాపాడేలా ప్రజల ఆరోగ్యాన్ని ప్రాణాలను సంరక్షించేందుకు తక్షణం చర్యలు తీసుకోవాలని తిరుపతి నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గౌడపేరు చిట్టిబాబు బుధవారం నగరపాలక సంస్థ అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఆధ్యాత్మిక క్షేత్రంగా, స్వచ్ఛ ఆంధ్రలో అవార్డులు అందుకుంటున్న తిరుపతి నగరంలో వర్షం పడితే ముఖ్యంగా లోతట్టు ప్రాంతాల ప్రజలు ప్రాణాలను గుప్పెట్లో పెట్టుకుని బ్రతకాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. సెప్టెంబర్, అక్టోబర్, నవంబర్ మాసాలలో తుఫానుల కారణంగా భారీ వర్షాలు కురవడం గత కొన్నే ళ్లు గా జరుగుతోందన్నారు. ఈ నేపథ్యంలో ముందస్తు జాగ్రత్తగా సైడ్ కాలవలు, వరదనీటి కాలువలను పునర్నిర్మించడం, పూడికతీత పనులు చేపట్టడం, మ్యాన్ హెూల్స్ మరమ్మతులు అలాగే రోడ్ల నిర్మాణంపై నగరపాలక సంస్థ అధికారులు దృష్టి సారించి ఉంటే బాగుండేది అన్నారు. భారీ వర్షాలు కురిసినప్పుడు లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేసి అవసరమనుకుంటే వారిని పునరావాస కేంద్రాలకు తరలించి చేతులు దులుపుకోవడం పరిపాటిగా మారిందన్నారు. నగరంలో కాలువల నిర్మాణం సక్రమంగా లేదనే విషయం వర్షం పడితే అర్థమవుతుందన్నారు. మాల్వాడిగుండం, కపిల తీర్థం అలాగే కొండ ప్రాంతాల నుంచి వచ్చే వర్షపు నీటితో అటు ఎస్ వి యూనివర్సిటీ నుంచి ఇటు రుయా హాస్పిటల్, ఎన్జీవో కాలనీ, సంజయ్ గాంధీ కాలనీ, జీవకోన, సుభాష్ నగర్, చంద్రశేఖర్ రెడ్డి కాలనీ, కొత్తపల్లి ప్రాంతాలతో పాటుగా ప్రకాశం రోడ్డు, గాంధీ రోడ్డు, బండ్ల వీధి, ఆర్టీసీ బస్టాండ్ ఏరియా డిఆర్ మహల్ రోడ్డు తదితర ప్రాంతాల్లో వరద నీరు పొంగి ప్రవహిస్తుందన్నారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ముందస్తుగా చర్యలు తీసుకోవడంలో నగరపాలక సంస్థ అధికారులు నిర్లక్ష్యంగానే వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. కొన్ని ప్రాంతాల్లో మ్యాన్ హెూల్స్ సరిగా లేవని రోడ్లు దెబ్బతిని గుంతలు ఏర్పడ్డాయని ఇటువంటి చోట పాదచారులు, వాహనదారులు ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉందన్నారు. తుడ రోడ్డులో రోడ్డు తవ్వి ఉన్న కారణంగా అక్కడ నీరు చేరి గుంతలు తెలియక ప్రజలు ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందన్నారు. ప్రస్తుతం రోడ్డు మరమ్మత్తు జరుగుతున్న ప్రాంతాల్లో తక్షణం హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. అలాగే త్రాగు నీరు కలుషితం కాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, నీటి పైపులు దెబ్బతిన్న ప్రాంతాల్లో ప్రజలను అప్రమత్తం చేయాలని కోరారు. అతి సారా, అంటువ్యాధుల ప్రబలకుండా వర్షం తగ్గిన వెంటనే మెడికల్ క్యాంపులు ఏర్పాటుకు సిద్ధం కావాలని ఆయన వైద్యాధికారులకు విజ్ఞప్తి చేశారు.

## ఎస్ ఆర్ శంకరన్ వేడుకలను ప్రభుత్వమే నిర్వహించాలి

**- సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నం పెంచలయ్య డిమాండ్**

**తిరుపతి రెవెన్యూ, మేజర్ న్యూస్:** ఆదర్శ ఐ ఏ యస్ అధికారిగా యస్ సి, యస్ టీ, బి సి, మైనారిటీ, మహిళల సంక్షేమం, ఉపాధి, అభివృద్ధి కోసం, ఎన్నో చట్టాలను, పథకాలను రూపొందించి అమలు జరిపించిన కార్యశీలి "అమరులు యస్ ఆర్ శంకరన్ జయంతి వేడుకలను ప్రభుత్వమే నిర్వహించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నం పెంచలయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం యస్ ఆర్ శంకరన్ గారి 91 వ జయంతి వేడుకలను తిరుపతి యూత్ హాస్టల్ లో ప్రజా సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో సి. సుబ్రమణ్యం అధ్యక్షత న జరిగింది. ఈ కార్యక్రమం లో సోషియల్ వెల్ఫేర్ జాయింట్ డైరెక్టర్ టి విజయ కుమార్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నం పెంచలయ్య, ఆర్ పి ఐ అధ్యక్షులు పి అంజయ్య, బి సి సంఘర్షణ సమితి నాయకులు అక్కినపల్లి లక్ష్మయ్య, బుసగాని లక్ష్మయ్య టీటీడీ నాయకులు మేడికొండ ప్రసాద్,ధన శేఖర్, డాక్టర్ బాలాజీ, తదితరులు పాల్గొని యస్ ఆర్ శంకరన్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ పేదల పక్షపాతి, మహనీయుడు యస్ ఆర్ శంకరన్ జయంతి వేడుకలను ప్రభుత్వమే నిర్వహించాలని అలాగే తిరుపతి లో ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. తమిళనాడు రాష్ట్రంలో తంజావూరు జిల్లాలో 1934 లో బ్రాహ్మణ కుటుంబం లో పుట్టిన అట్టడగు పేదల కోసం అహర్నిశలు కృషి చేశారని కొనియాడారు. పేదలకు సేవ చేయాలని పెళ్ళి కూడా చేసుకోకుండా జీవితాంతం బ్రహ్మచారి గా మిగిలిపోయారని గుర్తు చేసుకున్నారు. షెడ్యూల్ కులం, షెడ్యూల్ తెగల పేదల కోసం అనేక చట్టాలు, పథకాలు రూపొందించి ప్రభుత్వం ద్వారా అమలు చేసిన గొప్ప మానవతా వాది అని అన్నారు. తనకు వస్తున్న పెన్షన్ సైతం విద్యార్థులు పైచదువులు కోసం వెచ్చించే వారని ఇలాంటి మహనీయుని విగ్రహం తిరుపతి నగరం విశ్వ విద్యాలయాలకు నిలయం కాబట్టి ఆయన జీవిత చరిత్ర విద్యార్థులకు తెలియజేయడానికి ఆయన విగ్రహం తిరుపతి లో ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం పూనుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా యస్ ఆర్ శంకరన్ విగ్రహం ఏర్పాటు కమిటి ని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో చంద్రబాబు నాయుడు, శ్రీనివాసులు, సుబ్రమణ్యం, పాకాల ప్రకాశ్, మహేష్, , యస్ ఆర్ శంకరన్ అభిమానులు, మానవతా వాదులు తదితరులు పాల్గొన్నారు.





## శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో అలరించిన నృత్య ప్రదర్శన

**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో కార్తీక మాసాన్ని పురస్కరించుకొని ధూర్జటి కళా ప్రాంగణంలో బుధవారం ఏర్పాటు చేసిన సాంస్కృతి కార్యక్రమాలు అలరించాయి. తిరుపతికి చెందిన రాగ రస ఝరీ డాన్స్ అండ్ మ్యూజిక్ అకాడమీ చిన్నారుల నృత్య ప్రదర్శన, పాటకచేరి ఆద్యంతం అలరించాయి. కార్యక్రమంలో కార్య నిర్వహణ అధికారి బాపిరెడ్డి దంపతులు డిప్యూటీ ఆఫీసర్ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి దంపతులు ఆలయ అధికారులు భక్తులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలతో ప్రజలు జాగ్రత్తగా ఉండాలి

**తిరుపతి పార్లమెంట్ నియోజకవర్గం ప్రజలకు హెచ్చరిక**

**-మాజీ ఎమ్మెల్యే ఎస్సీవీనాయుడు**



**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్ :** తిరుపతి పార్లమెంట్ పరిధిలో బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం ప్రభావంతో నేడు, రేపు భారీ వర్షాలు తిరుపతి పార్లమెంట్ నియోజకవర్గంలొ తిరుపతి, శ్రీకాళహస్తి, సత్యవేడు, సూళూరుపేట, వెంకటగిరి ప్రాంతాల్లో భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ నేపథ్యంలో ఆయా నియోజకవర్గాలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, వారి భద్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని మాజీ ఎమ్మెల్యే ఎస్సీవీనాయుడు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ అధికారులు క్షేత్ర స్థాయిలో అందుబాటులో ఉండి, ప్రజల భద్రత కోసం ముందస్తు రక్షణ చర్యలను పటిష్టంగా అమలు చేయాలని ఆయన సూచించారు. ముఖ్యంగా లోతట్టు ప్రాంతాల్లో నివసించే ప్రజలు కోసం తక్షణమే పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసి, వారికి అవసరమైన సహాయ సహకారం అందించి ఆదుకోవాలని తెలియజేశారు.

**ప్రజలు తప్పనిసరిగా పాటించవలసిన అత్యవసర జాగ్రత్తలు:** లోతట్టు ప్రాంతాలు ప్రజలు ఏమాత్రం ఆలస్యం చేయకుండా, వెంటనే సురక్షితమైన ప్రదేశాలకు తరలి వెళ్లాలి.

వాగులు, వంకలు, నదులు ఉధృతంగా ప్రవహించేటప్పుడు వాటిని దాటే సాహసం అస్సలు చేయవద్దు. ?పాతభవనాలు, శిథిలావస్థలో ఉన్న భవనాల గోడలకు దూరంగా సురక్షిత ప్రాంతంలో ఉండాలి, విద్యుత్ స్తంభాలు, తెగిపడిన విద్యుత్ తీగలను తాకవద్దు. ఇంట్లోకి నీరు వస్తే వెంటనే మెయిన్ స్విచ్ ఆఫ్ చేయాలి. తగినంత త్రాగునీరు, మందులు, టార్చ్ లైట్లు, కొవ్వొత్తులు, పొడి ఆహారం వంటి అత్యవసర వస్తువులను సిద్ధంగా ఉంచుకోవాలి. వర్షంలో లేదా వరద నీటి దగ్గర పిల్లలు ఆడకుండా చూసుకోవాలి. ఇంటి నుంచి బయటకు వెళ్లే ముందు గ్యాస్ కనెక్షన్స్, విద్యుత్ కనెక్షన్స్ ఆఫ్ చేసి వెళ్ళాలి అని తెలిపారు.

## రూ.10 కోట్లతో కుప్పం జమీందారీ పార్కు అభివృద్ధి

**- ప్రభుత్వ విప్ ,ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్**

**కుప్పం,మేజర్ న్యూస్:** కుప్పం పట్టణంలోని జమీందారు వారు పార్కును కుప్పం ముద్దుబిడ్డ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి ఆదేశాలతో రూ.10 కోట్లతో కుప్పం జమీందారీ వారు పార్కును అభివృద్ధి చేయనున్నామని ప్రభుత్వ విప్ ,ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్. పేర్కొన్నారు. ఇందులో భాగంగా కుప్పం మున్సిపాలిటీ పరిధిలోని కుప్పం జమీందారీ వారి పార్కును బుధవారం పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కడ అడ్వైజర్ రాజ్ కుమార్, రామకుప్పం టిడిపి నాయకులు మునుస్వామి, జయశంకర్ తదితరులు పాల్గొన్నారు.





## రోగులకు పండ్లు పంపిణీ

**పెల్లకూరు, మేజర్ న్యూస్:** సూళ్లూరుపేట నియోజకవర్గ శాసన సభ్యురాలు డా.నెలవల విజయ్ శ్రీ జన్మదిన వేడుకల్లో భాగంగా మండలకేంద్రమైన పెల్లకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు మండలంలోని తెలుగు తమ్ముళ్లు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు సంచి కృష్ణయ్య,స్వర్ణముఖి ఆనికట్టు ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ దామెర ప్రసాద్ నాయుడు,నాయకులు మదన్ మోహన్ నాయుడు,బైనా సుబ్రహ్మణ్యం రెడ్డి, శాఖమూరి కృష్ణమ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఆకాశదీపోత్సవం ప్రారంభం

**శ్రీకాళహస్తిఅర్బన్, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో బుధవారం ఆకాశ దీపోత్సవం ఘనంగా ప్రారంభించారు. కార్తీక మాసం ప్రారంభం నాటి నుంచి మాసం ముగిసే వరకు ప్రతినిత్యం ఆలయంలో ఆకాశదీపం వెలిగించడం ఆనవాయితీగా వస్తుంది. ఈ సందర్భంగా ఆలయ అధికారులు వేద



పండితులతో ఆకాశ దీపం కార్యక్రమాన్ని సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. పూజల అనంతరం దీపం వెలిగించి ప్రత్యేక ఏర్పాటు చేసిన స్తంభానికి పైన వేలాడేలా సిద్ధం చేశారు. కార్యక్రమంలో ఈవో బాపిరెడ్డి దంపతులు, ఆలయ అధికారులు, భక్తులు, పాల్గొన్నారు



## అభయ క్షేత్రంలో ఉన్నం చెంచు చరణ్ సాయి జన్మదినం వేడుకలు

**తొట్టంబేడు మేజర్‌న్యూస్ :** రేణిగుంట మండలం అభయ క్షేత్రంలో ఉమ్మడి జిల్లా వైసీపీ ప్రధాన కార్యదర్శి ఉన్నం వాసుదేవ నాయుడు, మండల ఎంపీపీ ఉన్నం నిర్మలమ్మ కుమారుడు ఉన్నం చరణ్ సాయి జన్మదిన సందర్భంగా బుధవారం అభయ క్షేత్రంలో జన్మదినం వేడుకలు జరిగాయి. వృద్ధులకు వికలాంగులకు పండ్లు పంపిణీ, అనంతరం 200 మంది వికలాంగులకు అన్నదానం కార్యక్రమం చేపట్టి చరణ్ సాయి తల్లిదండ్రులు దగ్గరుండి అన్నదానం చేశారు, ఈ సందర్భంగా అభయ క్షేత్రం వారు మాట్లాడుతూ శ్రీకాళహస్తీశ్వర స్వామి, జ్ఞాన ప్రసూనాంబ అమ్మ వారి ఆశీస్సులతో అష్ట ఆయురోగ్యాలతో సంతోషంగా ఉండాలని చరణ్ సాయి ని దీవించారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.








## నిర్వాసితులను ప్రభుత్వం ఆదుకోవాలి - కాంగ్రెస్ నేత తలపా దామోదరం రెడ్డి



**శ్రీ కాళహస్తి, మేజర్ న్యూస్ :** శ్రీకాళహస్తి పట్టణంలో కోర్టు సముదాయాల వెనకవైపు గల గోడ కూలి అక్కడ నివసిస్తున్నటువంటి వారి గృహాలు ధ్వంసం కావడంతో నిర్వాసితులను పరామర్శించి, వారికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా తోడుగా ఉంటుందని తెలిపారు. చరవాణి ద్వారా శ్రీకాళహస్తి ఎమ్మార్వోకి పరిస్థితిని వివరించగా వారు స్పందిస్తూ వెంటనే సహాయక చర్యలు చేపడతామని తెలిపారు, అదేవిధంగా కూలిపోయినటువంటి గృహాలకు ప్రభుత్వం తరఫున నష్టపరిహారం చెల్లించి వారిని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు సురేంద్ర రెడ్డి, శంకర్, పురుషోత్తం, అరుణ్, చరణ్, సారధి తదితరులు పాల్గొన్నారు.

## పలువురు ఉపాధి హామి సిబ్బందికి షోకాజ్ నోటీసు జారీ

**శాంతిపురం మేజర్‌న్యూస్ :** కర్లగట్ట,కోనేరుకుప్పం,సి బండపల్లి,చెంగుబల్ల గుంజార్లపల్లి గ్రామ పంచాయతీ ఉపాధిహామి క్షేత్ర సహాయకులు (ఫీల్డ్ అసిస్టెంట్) ఉపాధిహామి పథకంలో వున్న జాబ్ కార్డు దారులకు ఈకేవైసీ చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. వీరి విధుల నిర్వహణలో తీవ్ర నిర్లక్ష్యం వ్యవహరించారు. వీరి అలసత్వము వలన మండలము పురోగతిలో వెనుకబడినది. వీరి నిర్లక్ష్యం వలన కూలీలు పలు ఇబ్బందులకు గురవుతున్నారు. వీరిని విధుల నుండి ఎందుకు తొలగించ కూడదో తెలపాలని ఎంపీడీవో ఏ పీ ఆర్ కుమార్ వీరికి నోటిసులను జారీచేసారు. నోటీసు పొందిన 24 గంటల లోపు సంజాయిషీతో కూడిన వివరణతో హాజరు కావాలని ఎంపీడీవో ఏపీఆర్ కుమార్ ఆదేశించారు. లేనిచో క్రమ శిక్షణ చర్యలు తీసుకోబడునని తెలిపారు.





## పరమేశ్వరుని సేవలో హైకోర్టు జడ్జి

**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ హైకోర్టు జడ్జ్ జస్టిస్ సిహెచ్ మానవేంద్రనాథ్ రాయ్ బుధవారం శ్రీకాళహస్తీశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయానికి చేసిన ఆయనకు అధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాటు చేశారు. దర్శనానంతరం మృత్యుంజయ మండపంలో స్వామి అమ్మవార్ల చిత్రపటం వేద ఆశీర్వచనం ఇప్పించారు. కార్యక్రమంలో ఏఈవోలు మోహన్ విద్యాసాగర్ పర్యవేక్షకులు నాగభూషణం టెంపుల్స్ ఇన్స్పెక్టర్ వెంకటస్వామి ఏపీఆర్ఓ రవి అడిషనల్ డిస్టిక్ట్ జడ్జి శ్రీనివాస నాయక్ సీనియర్ సివిల్ జడ్జి బేబీ రాణి, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కృష్ణప్రియ, తదితరులు పాల్గొన్నారు.

# వినియోగదారులకు మెరుగైన సేవలందించండి

-భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా వుండండి
-పిఎం సూర్యఘర్ పథకంపై విస్తృత అవగాహన
-విద్యుత్ సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం
-ఎపిఎస్పిడిసిఎల్ సిఎండి శివ శంకర్ ఆదేశం



**తిరుపతిసిటీ, మేజర్‌న్యూస్** విద్యుత్తు వినియోగదారులకు మెరుగైన, సత్వర సేవలను అందించడం ద్వారా వినియోగదారుల మన్ననలు పొందేందుకు అధికారులు, సిబ్బంది కృషి చేయాలని ఎపిఎస్ పిడిసిఎల్ చైర్మన్,మేనేజింగ్ డైరెక్టర్ శివ శంకర్ లోతేటి కోరారు. ఎపిఎస్పి డిసిఎల్ కార్పొరేట్ కార్యాలయం నుంచి సిఎండి శివశంకర్ లోతేటి బుధవారం ఉదయం 9 సర్కిళ్ళ సూపరింటెండింగ్ ఇంజనీర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎండి మాట్లాడుతూ సంస్థ పరిధిలోని 410 సెక్షన్లలో విద్యుత్ సిబ్బంది వినియోగదారులకు అందుబాటులో వుండడం,నిరంతర విద్యుత్ సరఫరా,సరైన ఓల్టేజ్ విద్యుత్ సరఫరా చేసేందుకు అధికారులు, సిబ్బంది కృషి చేయాలని సూచించారు.విద్యుత్ సేవల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత అధికారులు, సిబ్బందిపై తగిన చర్యలు తీసుకుంటా మన్నారు. సంస్థ పరిధిలో పునర్వ్యవస్థీకరణ విద్యుత్ పంపిణీ పథకం (ఆర్ డిఎస్ఎస్) కింద 11కెవి ఫీడర్లను, ఓవర్ లోడెడ్ 33కెవి ఫీడర్లను గుర్తించి వేరు చేసే పనులను వేగవంతం చేయాలని సూచించారు. పిఎం సూర్య ఘర్ పథకంపై జిల్లా స్థాయిలో సంబంధిత అధికారులతో సమీక్షించి,ఈ పథకంపై వినియోగ దారులకు విస్తృత అవగాహన కల్పించేందుకు చర్యలు చేపడుతున్నామని వివరించారు. సంస్థ పరిధిలో పెండింగులో వున్న వర్క్ ఆర్డర్లను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. అల్పపీడనం కారణంగా భారీ వర్షాలు కురిసే అవకాశం వున్న నేపథ్యంలో అధికారులు,సిబ్బంది అప్రమత్తంగా వుండాలని, వరదల కారణంగా ఎదురయ్యే విపత్తులను ఎదుర్కొనేందుకు ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని సూచించారు. క్షేత్ర స్థాయిలో వినియోగదారుల సమస్యలను తెలుసుకుని, పరిష్కరించేందుకు వీలుగా విద్యుత్ శాఖ అధికారులు,సిబ్బంది క్షేత్ర స్థాయి పర్యటనలకు ప్రణాళికను సిద్ధం చేస్తున్నామని,తద్వారా విద్యుత్తు సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు అవకాశం వుంటుందని తెలియజేశారు. వినియోగదారులు టోల్ ఫ్రీ నంబర్లు: 1912 లేదా 1800 425 155333కు కాల్ చేయడం ద్వారా విద్యుత్ సమస్యలను త్వరితగతిన పరిష్కరించుకోవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎపిఎస్పిడిసిఎల్ డైరెక్టర్ (టెక్నికల్ హెచ్ఆర్‌డి) కె. గురవయ్య, డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ %ఎ% ఐటి) పి.ఆయూబ్ ఖాన్,చీఫ్ జనరల్ మేనేజర్ పి.సురేంద్ర నాయుడు,జనరల్ మేనేజర్ (సిఎస్పి) చక్రపాణి,9 జిల్లాల సూపరింటెండింగ్ ఇంజనీర్లు పాల్గొన్నారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి సిఐ శ్రీనివాసంతి



**గంగాధర నెల్లూరు, మేజర్ న్యూస్:** భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సీఐ శ్రీనివాసంతి అన్నారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలు అత్యవసరం అయితే తప్ప బయటకు వెళ్లకూడదని అదేవిధంగా విద్యుత్ స్తంభాలకు తీగల కు దూరంగా ఉండాలని రైతులకు పొలాల దగ్గరకు వెళ్లేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని చెట్ల కింద ఉండకూడదని వాగులు వంకలు దగ్గర చిన్న పిల్లలు వెళ్లకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు అత్యవసరమైనప్పుడు 112 కు డయల్ చేయాలని పోలీస్ సిబ్బంది ఎప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటారని ఆమె అన్నారు.

## కాలభైరవుడికి విశేష పూజలు



**శ్రీకాళహస్తిఅర్బన్, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో క్షేత్రపాలకుడుగా కొలువు తీరిన కాలభైరవ స్వామికి బుధవారం విశేష పూజలు నిర్వహించారు. ఆలయంలోని స్వామివారికి విశేష అభిషేకాలు జరిపారు. అనంతరం ప్రత్యేక అలంకరణలు చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో స్వామివారిని దర్శించుకున్నారు.

## కలవకూరు చెక్ డ్యామ్‌ను పరిశీలించిన తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బారాయుడు

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో బుధవారం కలవకూరు చెక్‌డ్యామ్‌ను తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బారాయుడు పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా తగు రక్షణా చర్యలను చేపట్టాలని సూచించిన ఎస్పీ తమ సిబ్బందిని ఆదేశించారు. అదే విధంగా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ ఉండాలని మండలాధికారులకు ఎస్పీ తెలియజేశారు.



## నవంబరు 2న తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి 13వ వార్షికోత్సవం

**పలమనేరు మేజర్ న్యూస్** తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి 13వ వార్షికోత్సవాన్ని నవంబర్ రెండవ తేదీ ఆదివారం తమ సొంత కళామందిరంలో నిర్వహించనున్నట్లు సంస్థ అధ్యక్ష కార్యదర్శులు పి. తులసినాథ నాయుడు, పుష్ప తెలిపారు. పద్యాల పోటీల్లో గెలుపొందిన 50 మంది విద్యార్థులకు బహుమతులు ఇవ్వడంతో పాటు 13 మందికి వార్షికోత్సవ పురస్కారాలు అందిస్తామన్నారు. ముఖ్య అతిథులుగా విశ్వశ్రీ సాహితీ సమాఖ్య అధ్యక్షులు ఆచార్య గార్లపాటి దామోదర్ నాయుడు శతావధాని ఆముదాల మురళి, అమ్మ యాక్స్ కార్యనిర్వహణాధికారి దశరథరెడ్డి తదితరులు హాజరవుతారన్నారు. తెలుగు భాషాభిమానులు అందరూ హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.

## జెసిబితో ముళ్ళ పొదలు తొలగిస్తున్న తెదేపా నేత రెడ్డివారి గురవారెడ్డి

**ఏర్పేడు, మేజర్‌న్యూస్ :** ఏర్పేడు మండలంలో భారీ వర్షాలు సందర్భంగా ఏర్పేడు మండలం బండారుపల్లి గ్రామంలో ఉన్న పోలంరెడ్డి కాల్వపై ఉన్న వంతెన మీద నీటి ప్రవాహం రావడంతో జెసిబిని పెట్టి పూడిపోయినటువంటి మట్టిని అడ్డంగా ఉన్నటువంటి చెట్లను అధికారులతో కలిసి తొలగించి కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర పార్టీ అధికార ప్రతినిధి రెడ్డివారి గురువారెడ్డి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో



గ్రామ పార్టీ అధ్యక్షులు సుబ్రహ్మణ్యం యాదవ్ వీఆర్వో మనీ పంచాయతీ సెక్రెటరీ బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఐఈఈఎస్ఏ కార్యవర్గ సమావేశం

-అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు అవ్వారు శ్రీనివాసులు



**తిరుపతి సిటీ,మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ఎంప్లాయిస్ సర్వీస్ అసోసియేషన్ (ఏపీ ఐఈఈఎస్ఏ) మొట్టమొదటి కార్యవర్గ సమావేశం బుధవారం విజయవాడ, గాంధీనగర్లోని ఏపీ ఎన్జీవో హోం నందు ఘనంగా నిర్వహించామని తిరుపతికి చెందిన అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు అవ్వారు శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..నూతనంగా ఏర్పడిన రాష్ట్ర కమిటీలో మిగిలిన పోస్టులను భర్తీ చేయడం జరిగిందన్నారు. ఇందులో అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడిగా భీమవరానికి చెందిన కే. శ్రీనివాసరావు,గౌరవ సలహాదారులుగా జీవి.అప్పారావు (విశాఖపట్నం),పి. వెంకటరమణ (అనంతపురం), కార్యదర్శిగా జి.చంద్రమౌళి(చిత్తూరు జిల్లా),ఉమెన్స్ సెక్రటరీగా ఈశ్వరమ్మ (నర్సీపట్నం)లను ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు.అలాగే 11 ఉమ్మడి జిల్లాలకు చెందిన 11 మందిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నామని ఆయన వివరించారు.సమావేశం అనంతరం అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి సిహెచ్చి సుధాకర్ తో కలిసి ఏపీ ఎన్జీవో అధ్యక్షుడు,జేఏసీ చైర్మన్ ఏ. విద్యాసాగర్,జనరల్ సెక్రెటరీ బివి. రమణలను వారి చాంబర్ నందు మర్యాదపూర్వకంగా కలిసి రాష్ట్రంలో డిపార్ట్మెంట్ సిబ్బంది ఎదుర్కొంటున్న పలు సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నాన్ టీచింగ్ ఉద్యోగులు పనివేళలు ఉదయం తొమ్మిది నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఉంటుందని,దానిని 10 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు 10 వేళలను మార్చాల్సిందిగా కోరామన్నారు.అలాగే 10 శాతం నాన్ టీచింగ్ టు జె ఎల్ ప్రమోషన్ కోటా ఇవ్వాలని, జె ఎల్ టు జూనియర్ లెక్చరర్ ఇన్ లైబ్రరీ సైన్స్‌లో కూడా 20 శాతం ప్రమోషన్స్ ఇవ్వాలని, ఎప్పటినుంచో పెండింగులో ఉన్నటువంటి సూపరింటెండెంట్ పోస్టులను త్వరగా భర్తీ చేయాలని వారి దృష్టికి తీసుకెళ్లామన్నారు.దీనికి జేఏసీ చైర్మన్ సానుకూలంగా స్పందించి తాము అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారన్నారు.

## ఎమ్మెల్యే పులివర్తి ఆదేశాలతో సహాయక చర్యలు



**చంద్రగిరి, మేజర్ న్యూస్** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనంతో చంద్రగిరి నియోజకవర్గంలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో పలు ప్రాంతాల్లో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ క్రమంలో చంద్రగిరి నియోజకవర్గంలోని తుఫాన్ ప్రభావిత ప్రాంతాలన్నిటిని ముందుగానే గ్రహించి ఎమ్మెల్యే పులివర్తి నాని ప్రభుత్వ అధికారులకు , కూటమి నాయకులకి సహాయకు చర్యల్లో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. దీంతో నియోజకవర్గంలో సహాయక చర్యలు ముమ్మరం చేశారు. నియోజకవర్గంలోని లోతట్టు ప్రాంతాలలో ప్రభుత్వ అధికారులు మరియు కూటమి నాయకులు సహాయక చర్యలు చేపట్టి లోతట్టు ప్రాంతాల్లో నివసిస్తున్న వారికి అండగా నిలిచారు. తుఫాను అంచ నా ముందే వేయడం వల్ల చంద్రగిరి నియోజక వర్గంలో ఎక్కడ కూడా అవాంఛనీయ సంఘటనలు తలెత్తలేదు. ఈ మేరకు నియోజకవర్గంలోని ప్రజలు ఎమ్మెల్యే పులివర్తి నాని ప్రభుత్వ అధికారులకు కూటమి నాయకులకు ధన్యవాదాలు తెలియజేశారు. సహాయక చర్యలు కొనసాగుతాయని అందరూ జాగ్రత్తగా ఉండాలని ఎమ్మెల్యే పులివర్తి నాని సూచించారు. అందులో భాగంగా చంద్రగిరి మండలంలోని అధికారులు కళ్యాణి డ్యామును పరిశీలించారు. అనంతరం స్వర్ణముఖి నదిని శివారు ప్రాంత ప్రజలకు హెచ్చరికలు జారీ చేశారు. రామచంద్రపురం మండలంలోని రాయల చెరువును అధికారులు పరిశీలించారు. అనంతరం కుప్పం బాదురు చెరువును, పెద్దేటి వంక కాల్వను పరిశీలించారు. లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలు సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లాలని కోరారు. తిరుపతి రూరల్ మండలం గాంధీ పురం, చెర్లోపల్లి, పేరూరు, వెంకటపతి నగర్ ప్రాంతాల్లో అధికారులు కూటమి నాయకులు సంయుక్తంగా పర్యటించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను ఇతర ప్రాంతాలకు తరలించారు. అదేవిధంగా పాకాల ఎర్రవారిపాలెం చిన్నగొట్టిగల్లు మండలాల్లో కూడా అధికారులు పర్యటించి , ప్రజలకు ఎటువంటి సమస్యలు లేకుండా చర్యలు చేపట్టారు.



## రఢభేరి అమ్మవారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవాన్ని జయప్రదం చేయండి

**రొంపిచెర్ల-మేజర్‌న్యూస్:** రఢభేరి అమ్మవారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవాన్ని భక్తులు జయప్రదం చేయాలని పెద్దమల్లెల గ్రామపంచాయతీ పాత దిగువ పాళ్యం గ్రామ ప్రజలు కోరారు. వారు మాట్లాడుతూ రఢభేరి అమ్మవారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం, కుంభాభిషేకం ఈనెల 22 నుండి 24వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. అమ్మవారికి అభిషేకాలు, పూజలు చేయడం జరుగుతుందని తెలిపారు. 24వ తారీఖున అన్నదాన కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ మహోత్సవానికి భక్తులు పెద్ద ఎత్తున హాజరై శ్రీ రఢభేరి అమ్మవారి కృపాకటాక్షములు పాత్రులు కాగలరని తెలిపారు.



## ముక్కంటి సేవలో కేంద్ర హోం మంత్రి ఆశిష్ సూద్

**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్‌న్యూస్:** కేంద్ర హోం మంత్రి ఆశిష్ సూద్ కుటుంబ సభ్యులతో కలిసి బుధవారం శ్రీకాళహస్తీశ్వరాలయాన్ని సందర్శించారు. ఆలయానికి విచ్చేసిన మంత్రికి ఆలయ కార్య నిర్వహణ అధికారి బాపిరెడ్డి దక్షిణ గోపురం వద్ద స్వాగతం పలికారు. ఆలయంలో మంత్రి ప్రత్యేక రాహు కేతు పూజలు చేయించుకున్నారు. అనంతరం ఆలయ అధికారులు వారికి స్వామి అమ్మవార్ల దర్శనం చేయించారు. మృత్యుంజయ మండపంలో ఈవో బాపిరెడ్డి స్వామి అమ్మవార్ల చిత్రపటాన్ని అందజేశారు. వేద పండితుల ఆశీర్వచనం ఇప్పించారు. కార్యక్రమంలో ఏఈవోలు మోహన్, విద్యాసాగర్, పర్యవేక్షకులు నాగభూషణం, టెంపుల్ ఇన్స్పెక్టర్ వెంకటస్వామి, ఏపీ ఆర్వో రవి పాల్గొన్నారు.



## మదనపల్లె కో- ఆపరేటివ్ టౌన్ బ్యాంక్ శత జయంతి ఉత్సవాలకు ఎమ్మెల్యేకి ఆహ్వానం

**పలమనేరు మేజర్‌న్యూస్:** అన్నమయ్య జిల్లాలోని మదనపల్లె కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంక్ శతజయంతి ఉత్సవాల సందర్భంగా బుధవారం పలమనేరు మాజీ మంత్రి వర్యులు పలమనేరు నియోజకవర్గ శాసన సభ్యులు అమరనాథ రెడ్డిని మదనపల్లె టౌన్ బ్యాంక్ చైర్మన్ నాదెళ్ల విద్యాసాగర్, డైరెక్టర్లు మర్యాదపూర్వకంగా కలిసి మదనపల్లె కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంక్ శతజయంతి ఉత్సవాలకు విచ్చేయాలని ఎమ్మెల్యే అమర్నాథరెడ్డిని ఆహ్వానించారు.



## గురుకుల పాఠశాలను సందర్శించిన వైద్యాధికారులు

**పలమనేరు మేజర్‌న్యూస్:** చిత్తూరు జిల్లా అడిషనల్ వైద్యాధికారి వెంకట ప్రసాద్ జిల్లా డిఐఓ హనుమంతరావు సంయుక్తంగా పలమనేరు మున్సిపాలిటీ పరిధిలో ని గురుకుల పాఠశాలను సందర్శించడం జరిగిందన్నారు. ఇందులో సీజనల్లో వ్యాధుల పట్ల పిల్లలకు అవగాహన కల్పించారు. వర్షాలు పడుతున్నందున కాచి చల్లార్చిన నీటిని మాత్రమే వాడాలని వేడి ఆహార పదార్థాలను మాత్రమే తినాలని బయట విక్రయించు ఆహారాలను కచ్చితంగా తినకూడదని అలాగే మాంసాహారానికి దూరంగా ఉండాలని పిల్లలకు తెలియజేశారు. వారి యొక్క సాధారణ ఆరోగ్య పరిస్థితిని పరీక్షించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రసన్నలక్ష్మి సబ్ యూనిట్ అధికారి జయశంకర్ ఆరోగ్య కార్యకర్తలు అరుణ, స్టాఫ్ నర్స్ సుజాత, ఆశ భాగ్యమ్మ మొదలగు పాల్గొన్నారు.



## శివుని సేవలో మాజీ మంత్రి రోజా

**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్‌న్యూస్:** మాజీ మంత్రి రోజా కుటుంబ సభ్యులతో కలిసి బుధవారం శ్రీకాళహస్తీశ్వర స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన ఆమెకు అధికారులు దర్శన ఏర్పాటు చేశారు. దర్శనానంతరం మృత్యుంజయ మండపంలో ఆమెకు తీర్థ ప్రసాదాలు, వేదపండితుల ఆశీర్వచనం అందజేశారు. ఆమె వెంట సినీనటి రవళి, ఏపీఆర్ఓ రవి ఆలయ ఇన్స్పెక్టర్ వెంకటస్వామి పాల్గొన్నారు.



# లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**రేణిగుంట ముంపు ప్రాంతాలలో పర్యటించిన తుడా చైర్మన్ దివాకర్ రెడ్డి**

**తిరుపతి, మేజర్‌న్యూస్:** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావముగా జిల్లాలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల వల్ల ప్రజలంతా ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని తుడా చైర్మన్ డాక్టర్ డాలర్స్ దివాకర్ రెడ్డి ప్రజలను కోరారు. బుధవారం రేణిగుంట మండలంలోని లోతట్టు ప్రాంతాలను దివాకర్ రెడ్డి పరిశీలించారు.



ఈ నేపథ్యంలో వరద నీరు అధికంగా చేరుతున్న రేణిగుంట వసుంధర నగర్, నక్కల కాలనీ ప్రాంతాలను బుధవారం సాయంత్రం తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి పరిశీలించారు. లోతట్టు ప్రాంత ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ముంపు ప్రాంతాలలో సహాయక చర్యలు ముమ్మరం చేయాలని సూచించారు. తుడా నుంచి కూడా అవసరమైన సహాయక చర్యలు అందిస్తామని హామీ ఇచ్చారు. లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. అంతకు మునుపు తుడా కార్యాలయంలో వర్షాల నేపథ్యంలో అధికారులతో తుడా చైర్మన్ సమావేశమయ్యారు.



## పెద్దచెరువును పరిశీలించిన కమిషనర్

**పలమనేరు, మేజర్‌న్యూస్:** పురపాలక సంఘ పరిధిలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలదృష్ట్యా పలమనేరు మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి పెద్ద చెరువు కట్టను పరిశీలించడం జరిగింది. లోతట్టు ముంపు ప్రాంతాలను ఆయన పరిశీలించారు. శిథిలావస్థలో ఉన్న ఇండ్లను ఖాళీ చేసి సురక్షిత ప్రాంతాలకు వెంటనే వెళ్లాలని సూచించారు. ఈ విధమైన వరదలు ప్రమాదాలు కలిగినచో పలమనేరు పురపాలక సంఘం టోల్ ఫ్రీ నెంబర్ 7337388215 కాల్ చేసి సమాచారం అందించాలని కోరారు. మారుతున్న వాతావరణ పరిస్థితుల దృష్ట్యా కాచి వడబోసిన నీటిని త్రాగాలని అంటువ్యాధులు ప్రబలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని పట్టణ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. పట్టణంలోని ఎద్దుల సంత వీధిలో ని నీటి సరఫరా పంప్ హౌస్ ను పరిశీలించడం జరిగిందన్నారు. నేటి సరఫరా క్లోరి నేషన్, హెల్త్ డిపార్ట్మెంట్ వారితో కోఆర్డినేషన్ చేసుకుని పట్టణంలో వర్షాకాల ప్రభావం వలన అంటువ్యాధులు ప్రబలకుండా నీరు నిల్వ ఉన్న కొబ్బరి చిప్పలు, టైర్లు నీటి తొట్లెలు, డ్రమ్ములు ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలని సెక్రటరీలకు సూచనలు చేయడం జరిగిందన్నారు.



## భారీ వర్షానికి పొంగి పొర్లుతున్న గాజులేరు, కప్పలేరు

**బాలుర ఉన్నత పాఠశాలలో నేలకొరిగిన వృక్షం**

**రొంపిచెర్ల, మేజర్‌న్యూస్:** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా కురుస్తున్న భారీ వర్షాలకు రొంపిచెర్ల మండలంలోని



గానుగచింత గ్రామపంచాయతీలో గాజులేరు, కప్పలేరు పొంగి పొర్లుతున్నాయి. చల్లపల్లి ప్రాజెక్టు కూడా నిండి మొరవ పోతున్నది. అలాగే పలు కుంటలునిండి మొరవపోతున్నాయి. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రజా ప్రతినిధులు, అధికారులు ప్రజలను కోరుతున్నారు. వర్షం కారణంగా బాలుర ఉన్నత పాఠశాలలోని వృక్షం నేలకొరిగింది. సుమారు 30సంవత్సరాలకు పైబడిన చెట్టు వర్షానికి కూలింది. పాఠశాలకు సెలవు ప్రకటించడంతో ఎలాంటి ప్రమాదం జరగలేదు. రొంపిచెర్లలోని తాటిమాకుల కుంట, బొమ్మయ్యగారి పల్లిలోని జమ్ము చెరువు నిండి మొరవ పోతున్నాయి. నిండిన చెరువులు, కుంటల వద్దకు వెళ్లరాదని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ కిరణ్ కుమార్ తెలిపారు.



## టెక్నాలజీస్ పరిశోధన బలోపేతంపై చర్చ

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** అమరావతిలోని ఎస్ఆర్ఎం విశ్వవిద్యాలయం డైరెక్టర్ ఆచార్య డి.నారాయణరావు ఎస్వీ



యూనివర్సిటీని బుధవారం సందర్శించారు. అనంతరం విసి ఆచార్య తాత నర్సింగరావును మర్యాదపూర్వకంగా కలిశారు. రెండు ప్రతిష్టాత్మక సంస్థల మధ్య విద్యా, పరిశోధన సహకారాలను బలోపేతం చేసేందుకు సుదీర్ఘంగా చర్చించారు. భవిష్యత్ శాస్త్రీయ పురోగతి, స్థిరమైన ఇంధన పరిష్కారాల కోసం గుర్తించబడిన క్వాంటం టెక్నాలజీస్, హైడ్రోజన్ మొబిలిటీలో ఉమ్మడి పరిశోధనలు చేయడానికి చర్చలు జరిపారు. క్వాంటం టెక్నాలజీలు, ఇతర నూతన రంగాలలో ఎస్ఆర్ఎం మార్గదర్శక పరిశోధనలను నారాయణరావు ఎస్వీయూ విసి తాత నర్సింగరావుకు వివరించారు. జాతీయ స్థాయిలో అభివృద్ధిని వేగవంతం చేయడానికి ప్రముఖ విశ్వవిద్యాలయాల మధ్య పరిశోధన సహకారం ప్రాముఖ్యతను పరిశీలించారు. ఈ ప్రతిపాదన ను విసి స్వాగతిస్తున్నట్లు తెలిపారు.

దేశవ్యాప్తంగా ప్రముఖ విద్యావేత్తలు,విశిష్ట శాస్త్రవేత్తలతో కూడిన పరిశోధన సలహా బోర్డును ఏర్పాటు చేసే ప్రక్రియలో శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం ఉందన్నారు. ఈ బోర్డు పరిశోధన, పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేయడానికి, ఇంటర్ డిసిప్లినరీ ప్రాజెక్టులను ప్రోత్సహించడానికి, ఎస్వీయూ భవిష్యత్తు వ్యూహాన్ని రూపొందించ డానికి కృషి చేస్తుందన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య ఎం.భూపతి నాయుడు విశ్వవిద్యాలయంలో కొనసాగుతున్న పరిశోధన ప్రాజెక్టులు, అధ్యాపక విజయాలు, పరిపాలనా కార్యక్రమాల గురించి ఆచార్య డి.ఎన్.రావుకు వివరించారు. అధ్యాపకుల పరస్పర సహకారం, ఉమ్మడి పరిశోధన ప్రతిపాదనలు, పరిశ్రమల నిపుణులతో కూడిన జాతీయ స్థాయి వర్క్‌షాప్‌ల నిర్వహణ వంటి అంశాల గురించి ప్రస్తావించారు. అనంతరం నూతనంగా బాధ్యతలు చేపట్టిన విసి తాత నర్సింగరావును ఘనంగా సత్కరించారు.

# 2047 నాటికి 50 శాతం పచ్చదనాన్ని సాధించాలి:కలెక్టర్



**చిత్తూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్.** రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మిషన్ హరిత ఆంధ్రప్రదేశ్ కింద 2047 నాటికి 50% పచ్చదనాన్ని సాధించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు.బుధవారం ఉదయం స్థానిక కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో హరిత ఆంధ్రప్రదేశ్ పై సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 50 శాతం అటవీ విస్తీర్ణాన్ని సాధించడానికి పచ్చదనం పెంపొందించే కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా వన మహోత్సవం కార్యక్రమాలను జిల్లా మండల గ్రామస్థాయిలో కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాస్థాయి వనమహోత్సవం నిర్వహించు కుంటున్నామని తెలిపారు.ప్రస్తుత పచ్చదనం 34% మరియు సాధించే లక్ష్యం మధ్య అంతరాన్ని తగ్గించడం పై మెరుగైన ప్రకృతి దృశ్య నిర్వహణ నుండి ఆర్థిక అవకాశాలను పెంచడం, అటవీ ప్రకృతి దృశ్యాల పర్యావరణ వ్యవస్థ ఆధారిత నిర్వహణను బలోపేతం చేయాలని తెలిపారు. అటవీ ప్రకృతి దృశ్యాల నిర్వహణలో పర్యావరణ వ్యవస్థ సేవలను చేర్చడం జరుగుతుందని,మొత్తం అటవీ విస్తీర్ణాన్ని పెంచడానికి మొక్కల క్షీణత జరిగిన అటవీ ప్రాంతాలు, సహాయక సహజ పునరుత్పత్తి ద్వారా తక్కువ సాంద్రత గల తరగతులను అధిక వాటిని అప్‌గ్రేడ్ చేసేలా చూడాలన్నారు. కృత్రిమ పునరుత్పత్తి తో ఖాళీ ప్రాంతాలను, తక్కువ సాంద్రత గల మండలాల్లో, మూల నిల్వలను సంరక్షించడానికి మిశ్రమ విధానాన్ని అవలంబించాలని తెలిపారు. వ్యవసాయ వ్యవసాయేతర ప్రైవేట్ భూములు, చిత్తూరు అంతటా రోడ్ల పక్కన, కాలువ గట్లు మరియు రైల్వే మార్జిన్లతో సహా రెవెన్యూ భూములు.సంస్థాగత భూములు పాఠశాలలు, కళాశాలలు, పరిశ్రమలు మరియు ప్రభుత్వ సముదాయాలు. రెవెన్యూ బంజరు భూములు మరియు ట్యాంక్ ఫోర్‌షోర్ ప్రాంతాలలో మొక్కలు నాటించడం ద్వారా మరింత ఫలితాలు వస్తాయని తెలిపారు.పట్టణ స్థానిక సంస్థ ఉద్యానవనాలు నగర వనాలు, గ్రామాల వారీగా డేటా వివరాలు రోడ్లు, రోడ్లు, కాలువలు, ట్యాంక్ బండ్‌లు మరియు తోటల పెంపకానికి అనువైన ప్రదేశాలలో అందు బాటులో ఉన్న బంజరు భూములలో చెట్ల పెంపకం, పెద్ద ఎత్తున తోటల పెంపకానికి నిధులను ఉపయోగించుకోవాలని తెలిపారు.అనంతం చిత్తూరు జిల్లా డిఎఫ్ ఓ మాట్లాడుతూ ఆన్‌లైన్ పోర్టల్‌లు, మొబైల్ యాప్, జియో-ట్యాగింగ్ మరియు స్థానిక సంస్థల పర్యవేక్షణను ఉపయోగించి పర్యవేక్షణను బలోపేతం చేయాలన్నారు. చిత్తూరు జిల్లా కోసం ట్రీ అవుట్ సైడ్ ఫారెస్ట్ అగ్రోఫారెస్ట్రీ పాలసీ, ప్రైవేట్ భూములు, రెవెన్యూ బంజరు భూములు, ట్యాంక్ ఫోర్‌షోర్ ప్రాంతాలు, కొండలు మరియు సంస్థాగత భూములను ఉపయోగించడం ద్వారా రిజర్వ్ అడవులకు మించి పచ్చదనాన్ని విస్తరించడం పై దృష్టి పెట్టడం జరిగిందని తెలిపారు. చిత్తూరులో కరువు పీడిత పరిస్థితులు మరియు విచ్ఛిన్నమైన భూకమతాల దృష్ట్యా, ఈ విధానం రైతులు పర్యావరణ మరియు ఆర్థిక ప్రయోజనాలను అందించే ఫలాలు కాసే, కలప మరియు బహుళార్ధసాధక స్థానిక జాతులతో కూడిన వ్యవసాయ అటవీ నమూనాలను స్వీకరించి ప్రోత్సహించాలని తెలిపారు. హరిత ఆంధ్రప్రదేశ్ వనం మనం, వన మహోత్సవం,, ప్రకృతి పిలుస్తుంది,కార్తీకవన సమారాధన, మిషన్ హరిత ఆంధ్రప్రదేశ్ ప్రతి సంవత్సరం వర్షా కాలంలో మొక్కలు నాటి పెరిగిన మొక్కల పెంపకం విజయాన్ని పర్య వేక్షించడానికి కార్యక్రమం కోసం నియమించబడిన క్షేత్ర సిబ్బంది మరియు సంబంధిత అధికారులు క్రమం తప్పకుండా తనిఖీ చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.యాప్ ఆధారిత పర్యవేక్షణ, రియల్ టైమ్ గవర్నెన్స్, ఉపగ్రహ ఆధారిత హై రిజల్యూషన్ డేటా, గూగుల్ మ్యాప్స్, గ్రౌండ్ ట్రూథింగ్ నందు పరిశీలించి ఆన్లైన్ నందు డేటాను అప్లోడ్ చేయడం జరుగుతుందని తెలిపారు.అనంతరం డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసర్ మాట్లాడుతూ వన మహోత్సవం ను ప్రతి సంవత్సరం నిర్వహించు కుంటున్నామని తెలిపారు. వన మహోత్సవం అంటే వనాల పండుగ అని ప్రతి ఒక్కరూ అడవుల పరిరక్షణ మొక్కలు నాటడంలో మమేకమై ఒక ప్రజా ఉద్యమంగా ఈ పండుగను జరుపుకోవాలని తెలిపారు. మొత్తం భౌగోళిక ప్రాంతం 6,855 చదరపు కి.మీ, నమోదు చేయబడిన అటవీ ప్రాంతం : 1952.691 చదరపు కి.మీ. భౌగోళిక ప్రాంతంలో 28.485 శాతం చాలా దట్టమైన అడవి ప్రాంతం : 0.00 2023 ప్రకారం మధ్యస్థంగా దట్టమైన అడవి ప్రాంతం : 457.98 చదరపు కి.మీ.ఓపెన్ ఫారెస్ట్ అఫ్ : 788.33 చదరపు కి.మీ., పొదలు : 625.25 చదరపు కి.మీ., అంటే. మిగిలిన ప్రాంతం అంటే గడ్డి భూములు, నీటి వనరులు మరియు ఖాళీ ప్రాంతాలు : 81.131 చదరపు కి.మీ.,రాష్ట్రం లోని మొత్తం పచ్చదనం : 1952.691 ం386.27 2338.961 చదరపు కి.మీ. భౌగోళిక విస్తీర్ణంలో కి.మీ. 28.485% నమోదు చేయబడిన అటవీ ప్రాంతం : 28.485% అడవి వెలుపల చెట్లు: 5.63 శాతం 50 శాతం పచ్చదనం పొందడానికి అదనపు విస్తీర్ణం నాటాలి, మొత్తం భౌగోళిక విస్తీర్ణంలో అదనంగా 15.88% అంటే 1088.916 చదరపు కిలోమీటర్లు నాటాలని జిల్లా కలెక్టర్ కు వివరించారు.ఈ కార్యక్రమంలో డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసర్ జి.జ్ఞాన ప్రకాష్ రాజు, జడ్పీ సి ఈఓ రవికుమార్ నాయుడు, డి ఆర్ డిఏ పిడి శ్రీదేవి, డ్వామా పిడి రవి కుమార్, డి ఈ ఓ వరలక్ష్మీ, సిపిఓ, ఉద్యాన పట్టు పరిశ్రమ వ్యవసాయ శాఖల జేడీలు, ఆర్ అండ్ బి, చిత్తూరు, కుప్పం, పలమనేరు మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వర్షాలపై పోలీసుశాఖ ముందస్తు చర్యలు



**తిరుపతి బ్యూరో,మేజర్ న్యూస్:** అల్పపీడన ప్రభావం కారణంగా తిరుపతి జిల్లాలో భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ ఎల్ సుబ్బరాయుడు ఐపిఎస్. విజ్ఞప్తి చేశారు. వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో ఏవైనా అత్యవసర పరిస్థితులు తలెత్తినప్పుడు తక్షణ స్పందన ఇవ్వడానికి జిల్లా పోలీస్ శాఖ పూర్తిస్థాయి సిద్ధతతో ఉంది. ఇందుకోసం ప్రత్యేక బృందాలు, కంట్రోల్ రూమ్‌లు 24X7 విధానంలో పనిచేయేలా ఏర్పాట్లు చేసినట్లు ఎస్పీ తెలిపారు.

**జిల్లా వ్యాప్తంగా చేపట్టిన ప్రధాన చర్యలు** నదులు, వాగులు, చెరువుల వద్ద పికెట్లు ఏర్పాటు చేసి రాత్రి-పగలు నిరంతర గస్తీ నిర్వహించాలి.లోతట్టు ప్రాంతాలు, నదీ పరివాహక ప్రాంతాల ప్రజలను ముందుగానే అప్రమత్తం చేసి, అవసరమైతే పునరావాస కేంద్రాలకు తరలించాలి.వరదల తీవ్రత, రహదారుల పరిస్థితి, ప్రజలు చిక్కుకుపోయిన ప్రాంతాలపై నిఘా కోసం డ్రోన్ సేవలు సిద్ధంగా ఉంచాలి.రెవెన్యూ, ఆర్ అండ్ బి పంచాయతీ రాజ్, నీటిపారుదల, విద్యుత్ తదితర శాఖలతో సమన్వయం కొనసాగించాలి.పిడుగుపాట్లు సంభవించే అవకాశం ఉన్నందున చెట్ల కింద నిలబడరాదుబీ వ్యవసాయ పనుల సమయంలో జాగ్రత్తలు పాటించాలి. తీరప్రాంత ప్రజలు పోలీస్, రెవెన్యూ శాఖ సూచనలను పాటించి అవసరమైతే తుఫాన్ షెల్టర్ కేంద్రాలకు వెళ్లాలి. ఈదురుగాలులు, వర్షాల కారణంగా చెట్లు లేదా విద్యుత్ స్తంభాలు కూలినప్పుడు సంబంధిత శాఖలతో సమన్వయంతో వెంటనే తొలగించాలి. ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా ముందస్తుగా చర్యలు తీసుకోవాలి.వాగులు, వంకల్లో ఈత కొట్టడం, చేపలు పట్టడం వంటి ప్రమాదకర చర్యలకు పాల్పడరాదు.శిథిలాలను తొలగించేందుకు జెసిబిలు, ప్రొక్లెయిన్లు, రెయిన్ కోట్లు, తాళ్లు, అత్యవసర లైట్లు, బ్యాకప్ పవర్ వనరులు సిద్ధంగా ఉంచాలి. ఈ సందర్భంగా స్థానిక పోలీస్, రెవెన్యూ, ఇతర శాఖల అధికారులతో మాట్లాడి, తక్షణ చర్యలపై పలు సూచనలు ఇచ్చారు. జిల్లా వ్యాప్తంగా అన్ని సర్కిల్, స్టేషన్ స్థాయిలో పోలీస్ సిబ్బంది పూర్తిగా అప్రమత్తంగా ఉండి ముందస్తు చర్యలు చేపట్టాలని ఎస్పీ గారు ఆదేశించారు. వర్షాల సమయంలో ఏవైనా అత్యవసర పరిస్థితులు తలెత్తినపుడు డయల్ 112, పోలీస్ వాట్సాప్ నంబర్: 8099999970కు సంప్రదించాలన్నారు.

# సింగిరికోన శ్రీలక్ష్మీనరసింహస్వామి దర్శించుకున్న కూరపాటి శంకర్ రెడ్డి

**సత్యవేడు, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా సత్యవేడు నియోజవర్గం నారాయణవనం మండలం సింగిరికోన శ్రీలక్ష్మీ నరసింహస్వా మిని నియోజకవర్గ టిడిపి కార్య క్రమాల సమన్వయకర్త కూరపాటి శంకర్ రెడ్డి దంపతులు దర్శించు కున్నారు. బుధవారం కూరపాటి శంకర్ రెడ్డి దంపతులు కుటుంబ సమేతంగా సింగరికోన శ్రీలక్ష్మీనం సింహస్వామి ఆలయం వద్దకు చేరుకోగానే ఆలయ ధర్మకర్త, నారాయణవనం టిడిపి అధ్యక్షు లు గిరిబాబు,ఆలయ అర్చకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆలయ ధర్మకర్త గిరిబాబు దగ్గరుండి దర్శన ఏర్పాట్లు చేశారు.ఈ నేపథ్యంలో కూరపాటి శంకర్ రెడ్డి దంపతులు శ్రీలక్ష్మీనరసింహ స్వామికి విశేష పూజలు జరిపారు. తదనంతరం కూర పాటి శంకర్ రెడ్డికి ఆలయ అర్చకులు పూలమాల వేసి వారి కుటుంబ సభ్యులను వేదమంత్రో చ్ఛారణాల మధ్య ఆశీర్వదిం చారు. ఈ క్రమంలో ఆలయ ధర్మకర్త గిరిబాబు కూరపాటి శంకర్ రెడ్డి కి కండువా కప్పి శ్రీలక్ష్మీనరసింహస్వామి చిత్రపటా న్ని బహుకరించి తీర్థ ప్రసాదా లను అందించారు. తదుపరి శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయ వైశిష్టాన్ని కూరపాటి శంకర్ రెడ్డికి వివరించారు.ఈ సందర్భంగా టిడిపి ప్రోగ్రామ్ సమన్వయకర్త శంకర్ రెడ్డి మాట్లాడుతూ శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయ అభివృద్ధి కోసం సంపూర్ణ సహకా రం అందిస్తానన్నారు. ఆలయ అభివృద్ధికి సంబంధించిన పనుల కు సంబంధించి తగిన ప్రణాళి కలతో ముందుకు వస్తే తప్పకుం డా కార్యాచరణలోకి తీసుకొస్తా అన్నారు. ఇప్పటికే ఆలయంలో భక్తుల సౌకర్యార్థం అన్నదానం, ప్రత్యేక హెూమాలు,గోసాల నిర్వహించడంపై ఆలయ ధర్మకర్త గిరిబాబు కృషి ఎంతో ఉంద న్నారు. ఈ కార్యక్రమంలో నారా యణవనం సింగిల్ విండో చైర్మన్ షణ్ముగం,టిడిపి నాయకులు బాబు,మునివేలు, గోపి, కుమార్, సుబ్రహ్మణ్యం,ప్రేమ్ కుమార్, పాలమంగళం కోదండపాణి,ఆరే ప్రకాష్ నాయుడు,మునుస్వామి యాదవ్ తదితరులు ఉన్నారు.



# రోడ్డు పనులను పరిశీలించిన ఎమ్మెల్యే గురజాల

**చిత్తూరు కార్పొరేషన్ మేజర్ న్యూస్ :** నగర పరిధిలోని సాంబయ్య కండ్రిగ - కట్టమంచి బైపాస్ రోడ్డు పనులను ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ పరిశీలించారు. బుధవారం సాయంత్రం ఎమ్మెల్యే బైపాస్ రోడ్డు పనులు జరుగుతున్న తీరును పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. మాస్టర్ ప్లాన్ ప్రకారం రోడ్డు పనులను చేపట్టాలన్నారు. మాస్టర్ ప్లాన్ రికార్డులను పరిశీలించి అధికారులతో చర్చించారు. ప్రస్తుతం ఎంత మేరా రోడ్డు పనులు జరిగిందీ ఆరా తీసి మిగిలిన పనులను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. అనంతరం నగరంలో రోడ్ల పరిస్థితి, ఇతర అభివృద్ధి పనులపై కమిషనర్ పి నరసింహ ప్రసాద్, ఎంఈ వెంకటరామి రెడ్డి, ఎసీపీ నాగేంద్ర తో సమీక్ష నిర్వహించారు. గురజాల జీవన్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



# లోతట్టు ప్రాంత ప్రజలు ఎవరూ అధైర్య పడకండి...

## టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ కోడూరు బాలసుబ్రమణ్యం..



**తిరుపతి, మేజర్ న్యూస్:** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా తెల్లవారుజాము నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు లోతట్టు ప్రాంతాల ప్రజలు ఎవరు అధైర్య పడకండి అని, వారికోసం పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ కోడూరు బాలసుబ్రమణ్యం తెలిపారు. బుధవారం తిరుపతి నగరపాలక సమస్త పరిధిలోని పలు లోతట్టు కాలనీలను డాక్టర్ కోడూరు బాలసుబ్రమణ్యం పరిశీలించారు. వర్షాలతో లోతట్టు ప్రాంత కాలనీవాసులు ఎదుర్కొంటున్న సమస్యలను స్వయంగా పరిశీలించి వారికి భరోసా కల్పించారు. ఆయా ప్రాంతాలలోని ప్రజలకు మౌలిక సదుపాయాలతో పాటు నిత్యవసర సరుకులు పంపిణీ చేసేలా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.